# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09  సంచిక : 99  పేజీలు : 08, వెల రూ. 5రూ/  శుక్రవారం- 11 - ఏప్రిల్ - 2025



## పోలీసులపై జగన్ మరోసారి సంచలన వ్యాఖ్యలు..!




- పోలీసులను ప్రభుత్వం వాచ్‌మెన్ల కంటే ఘోరంగా వాడుకుంటోందన్న జగన్
- ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఈరోజు వైసీపీ నేతలతో జగన్ భేటీ
- ఈ సందర్భంగా చంద్రబాబు ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు

## తెలంగాణ రాష్ట్రానికి భారీ హెచ్చరిక

- తెలంగాణకు భూకంప హెచ్చరిక భయాందోళనకు గురిచేస్తోంది.
- తెలంగాణకు భూకంపం వచ్చే అవకాశం ఉందని ఎర్త్‌క్వేక్ రీసర్చ్ అండ్ అనాలసిస్ అనే సంస్థ స్పష్టం చేసింది.
- రామగుండంలో భూకంపం వచ్చే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.




హైదరాబాద్, ఏప్రిల్ 10: తెలంగాణకు భూకంప హెచ్చరిక భయాందోళనకు గురిచేస్తోంది. రామగుండంలో భూకంపం వచ్చే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భూకంప తీవ్రత గట్టిగా ఉంటుందని చెబుతున్నారు. ఆ భూకంప తీవ్రత హైదరాబాద్, అలాగే అమరావతి వరకు కూడా ఉంటుందని అంటున్నారు. తెలంగాణకు భూకంపం వచ్చే అవకాశం ఉందని ఎర్త్‌క్వేక్ రీసర్చ్ అండ్ అనాలసిస్ అనే సంస్థ స్పష్టం చేసింది. తమ పరిశోధనల ఆధారంగా తెలంగాణలో రామగుండం సమీపంలో భారీ భూకంపం సంభవించి అవకాశం ఉందని.. ఆ ప్రకంపనలు హైదరాబాద్, వరంగల్, అమరావతి వరకు చేరే అవకాశం ఉందని అందులో పేర్కొంది. అయితే ఎర్త్‌క్వేక్ రీసర్చ్ అండ్ అనాలసిస్ సంస్థ భూకంపం సూచనలను ఎవరూ కూడా ధృవీకరించని పరిస్థితి. ప్రభుత్వ వర్గాలు గానీ, శాస్త్రీయ సంస్థలు ఎవరూ ధృవీకరించడం లేదు. భూకంపాలను కచ్చితంగా ముందస్తుగా అంచనా వేయడం ప్రస్తుతం శాస్త్రీయంగా సాధ్యం కాదని, ఇలాంటి సూచనలు

## మద్యం అమ్మకాలపై 13 రకాల పరీక్షలు నిర్వహిస్తున్నామన్న కొల్లు రవీంద్ర




- వైసీపీ హయాంలో అక్రమ కేసులు పెడుతూ రెచ్చిపోయారని మండిపాటు
- తాను కూడా 44 రోజుల పాటు జైల్లో ఉన్నానని వ్యాఖ్య
- ఏపీ సరిహద్దుల్లో మద్యం అమ్మకాలు పెరిగాయని, దీనివల్ల రాష్ట్రానికి మరింత ఆదాయం వస్తోందని
- వైసీపీ అధికారంలోకి వస్తే కూటమి నేతల తలలు తీస్తామని ఒక మాజీ మంత్రి అన్నారని...

## కంచ గచ్చిబౌలి భూముల్లో అరుదైన పక్షులు, జంతువులు, చెట్లు ఉన్నాయి




- ⌘ చెట్లను కొట్టివేయాలంటే ముందస్తు అనుమతి తీసుకోవాలన్న హరీశ్ రావు
- ⌘ ఒక్కో చెట్టుకు రూ. 400 డిపాజిట్ చేశాకే కొట్టాలన్న హరీశ్ రావు
- ⌘ జీహెచ్‌ఎంసీ 2011లో లక్ష చెట్లను నాటిందన్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే

హైదరాబాద్ : కంచ గచ్చిబౌలిలోని భూముల్లో అరుదైన పక్షులు, జంతువులు, వృక్షాలు ఉన్నాయని బీఆర్‌ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు పేర్కొన్నారు. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని పరిశీలించేందుకు పర్యావరణ, అటవీ శాఖలు కేంద్ర సాధికారిక కమిటీ, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ)ను సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసింది. మిగతా..2లో

## చంద్రబాబు ఒక బ్రాండ్ క్రియేట్

- రూ.2 కిలో బియ్యంతో ఎన్టీఆర్ ప్రతీ పేదవాడి మనసులో స్థానం సంపాదించుకున్నారని,
- హైదరాబాద్‌లో ఐటీని అభివృద్ధి చేసి చంద్రబాబు నాయుడు ఒక బ్రాండ్ క్రియేట్ చేసుకున్నారని
- దేశంలోనే ది బెస్ట్ యూనివర్సిటీగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామని సీఎం
- ప్రతీ నియోజకవర్గంలో 25 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామన్నారు.

వివరాలు 2లో..



రంగారెడ్డి జిల్లా: యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ఇది ప్రతీ పోలీస్ సిబ్బందికి అత్యంత ముఖ్యమైనదని, ఎన్నికల మేనిఫెస్టోలోనే పోలీస్ స్కూల్ అంశాన్ని పొందుపరిచామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా, మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఆనాడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ సారథ్యంలో దేశంలో యూనివర్సిటీల పునాదులు పడ్డాయని, నెహ్రూ దార్శనికతతోనే మన దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడే స్థాయికి చేరిందన్నారు. దేశ చరిత్రలో ఎంతో మంది ప్రధానులు, ముఖ్యమంత్రులు అయ్యారని, కానీ అందులో కొద్ది మంది మాత్రమే చరిత్రలో గుర్తుండిపోయారని అన్నారు.

### చంద్రబాబు ఒక బ్రాండ్...

ఆ కొద్దిమంది తీసుకున్న నిర్ణయాలు చరిత్రను మలుపు తిప్పాయని, ముఖ్యమంత్రుల్లో ఒక్కొక్కరికి ఒక్కో బ్రాండ్ ఉందని చెప్పుకుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రూ.2 కిలో బియ్యంతో ఎన్టీఆర్ ప్రతీ పేదవాడి మనసులో స్థానం సంపాదించుకున్నారని, హైదరాబాద్‌లో ఐటీని అభివృద్ధి చేసి చంద్రబాబు నాయుడు ఒక బ్రాండ్ క్రియేట్ చేసుకున్నారని

## హైదరాబాద్‌కు భారీ వర్ష సూచన..

- హైదరాబాద్‌లో మరో గంటలో భారీ వర్షం పడే అవకాశం ఉంది.
- భారీ వర్ష సూచన నేపథ్యంలో జీహెచ్ఎంసీని హైదరాబాద్ వాతావరణ శాఖ అప్రమత్తం
- ఈ మేరకు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది.




హైదరాబాద్, ఏప్రిల్ 10: హైదరాబాద్‌కు భారీ వర్ష సూచన ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. మరో గంటలో నగర వ్యాప్తంగా భారీగా వర్షం పడనున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. రాత్రి వరకు కూడా వర్షం కురిసే అవకాశం ఉంది. మిగతా..2లో

## ఒంటిమిట్ట కోదండ రామయ్య దర్శనానికి సీఎం చంద్రబాబు పూర్తి షెడ్యూల్ ..!


- కడపలో చంద్రబాబు పర్యటన షెడ్యూల్
- ఒంటిమిట్ట రామాలయానికి సీఎం సందర్శనం
- సీతారామ కళ్యాణంలో సీఎం పాల్గొనబోతున్నారు
- ఒంటిమిట్టలోని ప్రసిద్ధ శ్రీ కోదండ రామస్వామి దేవస్థానానికి వెళ్లి స్వామి వారి దర్శనం చేసుకుంటారు.
- ఒంటిమిట్టలో జరిగే కళ్యాణోత్సవంలో ముఖ్యమంత్రి దంపతుల విచ్చేసే సందర్భంగా జిల్లా అధికార యంత్రాంగం భారీ ఏర్పాట్లు



వివరాలు 2లో..

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రేపు (ఏప్రిల్ 11) నుంచి కడప జిల్లాలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో ముఖ్యమంత్రి వివిధ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. మిగతా..2లో

## దేశానికే రోల్ మోడల్‌గా మంగళగిరి 100 పడకల ఆసుపత్రి



- ఈ నెల 13వ తేదీన ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్న మంత్రి లోకేశ్
- 1,15,000 చదరపు అడుగుల్లో ఆసుపత్రి భవన నిర్మాణం
- మంగళగిరి ప్రజల దశాబ్దాల కల ఆసుపత్రి నిర్మాణం

అమరావతి : మంగళగిరి ప్రజల 30 ఏళ్ల కల వంద పడకల ఆసుపత్రి నిర్మాణం. తనను 91వేల భారీ మెజార్టీతో గెలిపించి శాసనసభకు పంపడంతో మంగళగిరి ప్రజల మూడు దశాబ్దాల కలను నెరవేర్చేందుకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సిద్ధమయ్యారు. అత్యాధునిక వసతులతో దేశానికే రోల్ మోడల్‌గా ఆసుపత్రి నిలిచేలా ఇప్పటికే ప్రణాళికలు రూపొందించారు. మంగళగిరి సమీపంలోని చినకాకాని వద్ద నిర్మించనున్న వంద పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి ఈ నెల 13వ తేదీన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన చేయనున్నారు. మిగతా..2లో

## కంచ గచ్చిబౌలి భూముల్లో అరుదైన పక్షులు, జంతువులు, చెట్లు ఉన్నాయి

మొదటి పేజి తరువాయి

ఈ నేపథ్యంలో కమిటీతో హరీశ్ రావు నేతృత్వంలోని బీఆర్ఎస్ బృందం సమావేశమైంది. ఈ భూముల వ్యవహారానికి సంబంధించిన డాక్యుమెంట్లు, విజువల్స్‌తో కూడిన నివేదికను బీఆర్ఎస్ బృందం కమిటీకి అందజేసింది. అనంతరం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ, వాల్టా చట్టం ప్రకారం చెట్లు కొట్టివేయాలంటే ముందస్తు అనుమతి తీసుకోవాలని అన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, అటవీ శాఖ అనుమతులు ఇచ్చిన తర్వాతే చెట్లను తొలగించాల్సి ఉంటుందని తెలిపారు. ఒక్కో చెట్టుకు రూ. 400 డిపాజిట్ చేశాకే నరకాలని పేర్కొన్నారు. అటవీ శాఖ పట్టించుకోకపోవడం వల్లే కంచ గచ్చిబౌలి భూముల్లో చెట్లను నరికేశారని ఆయన విమర్శించారు. 2011లో కంచ గచ్చిబౌలి భూముల్లో జీహెచ్ఎంసీ లక్ష మొక్కలు నాటిందని ఆయన గుర్తు చేశారు. ఆ భూముల్లో మన్మోహన్ సింగ్ కూడా మొక్కలు నాటారని తెలిపారు. ఇక్కడ ఉన్న అరుదైన వృక్షాలు, జంతువులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఈ భూములను తాకట్టు పెట్టి గత ఏడాది రూ. 10 వేల కోట్ల రుణం తెచ్చారని, మధ్యవర్తికి రూ. 170 కోట్లు ఇచ్చారని ఆరోపించారు. మధ్యవర్తికి ఇచ్చిన డబ్బు విషయం అసెంబ్లీలో కూడా చెప్పామని తెలిపారు. కంచ గచ్చిబౌలి భూములు హెచ్‌సీయూవేనని ఆయన వ్యాఖ్యానించారు. ఫార్మా సిటీ కోసం 14 వేల ఎకరాల భూమిని సేకరించారని, దానిని అభివృద్ధి చేయాలని సూచించారు.

## పోలీసులపై జగన్ మరోసారి సంచలన వ్యాఖ్యలు..!

మొదటి పేజి తరువాయి

అమరావతి : ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత ఇటీవల పోలీసులపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. వచ్చేసారి తాము అధికారంలోకి వచ్చిన తర్వాత పోలీసుల బట్టలూడదీస్తామని అన్నారు. ఇప్పుడు మరోసారి జగన్ పోలీసులపై సంచలన వ్యాఖ్యలు చేశారు. పోలీసులను కూటమి ప్రభుత్వం వాచ్‌మెన్ల కంటే ఘోరంగా వాడుకుంటోందని ఆరోపించారు. ఇవాళ ఉమ్మడి కర్నూలు జిల్లాలో జగన్ వైసీపీ నేతలు, కార్యకర్తలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వంపై తీవ్ర విమర్శలతో విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి అన్నీ వర్గాల వారిని మోసం చేశారని దుయ్యబట్టారు. హామీల అమలు, పాలనలో చంద్రబాబు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికే రెండు బడ్జెట్‌లు ప్రవేశపెట్టినా హామీల అమలు జరగలేదని మండిపడ్డారు. టీడీపీ నేతలు ప్రజల వద్దకు వెళ్లే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ పాలన కొనసాగుతోందని జగన్ ఫైర్ అయ్యారు.

## మద్యం అమ్మకాలపై 13 రకాల పరీక్షలు నిర్వహిస్తున్నామన్న కొల్లు రవీంద్ర

మొదటి పేజి తరువాయి

అమరాబతి : వైసీపీ హయాంలో జరిగిన లిక్కర్ స్కామ్ లో ఏ ఒక్కరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. క్యాష్ అండ్ క్యారీ పద్ధతిలో దాదాపు రూ. లక్ష కోట్ల లావాదేవీలు జరిగాయని చెప్పారు. దీనిపై సీఐడీ విచారణ జరుగుతోందని తెలిపారు. మద్యం నాణ్యతపై 13 రకాల పరీక్షలను 5 ప్రాంతాల్లో నిర్వహిస్తున్నామని చెప్పారు. ఏపీ సరిహద్దుల్లో మద్యం అమ్మకాలు పెరిగాయని, దీనివల్ల రాష్ట్రానికి మరింత ఆదాయం వస్తోందని తెలిపారు. బెల్టు షాపులపై ఉక్కుపాదం మోపుతామని చెప్పారు. వైసీపీ హయాంలో అక్రమ కేసులు పెడుతూ రెచ్చిపోయారని... తాను కూడా 44 రోజుల పాటు రాజమండ్రి జైల్లో ఉన్నానని కొల్లు రవీంద్ర తెలిపారు. టీడీపీని ఇబ్బంది పెట్టిన పోలీసులకు ప్రమోషన్లు ఇచ్చారని మండిపడ్డారు. వైసీపీ అధికారంలోకి వస్తే కూటమి నేతల తలలు తీస్తామని ఒక మాజీ మంత్రి అన్నారని... అలాంటి వాళ్లపై కచ్చితంగా క్రిమినల్ కేసులు పెట్టాలని అన్నారు.

## తెలంగాణ రాష్ట్రానికి భారీ హెచ్చరిక

మొదటి పేజి తరువాయి

తరచుగా నిర్ధారణకు నోచుకోవని అధికారులు చెబుతున్న మాట. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు పెసిఫిక్ జోన్ రెండు, మూడులో ఉన్నాయి. ఇవి తక్కువ నుంచి మోస్తారు భూకంప ప్రమాదాన్ని మాత్రమే సూచిస్తాయి. గతంలో ఈ ప్రాంతంలో కొన్ని చిన్న చిన్న భూకంపాలు సంభవించాయి. అవి ఏమాత్రం నష్టం కలిగించలేదు. రామగుండం పరిసర ప్రాంతాల్లో భారీ భూకంపం సంభవించే అవకాశం ఉందని అధికారిక సమాచారం. అయితే భూకంపాల విషయంలో అప్రమత్తంగా ఉండటం మంచిదే. కానీ నిర్ధారణలేని సమాచారంపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కేంద్ర ఐఎండీకి సంబంధించిన అధికారులు చెబుతున్నారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో గతంలో చిన్న నుంచి మోస్తారు తీవ్రత గల భూకంపాలు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. అయితే ఎర్త్‌క్వేక్ వెబ్ సైట్ మాత్రం రామగుండం సమీపంలో భూకంప ప్రమాదం వచ్చే అవకాశం ఉన్నట్లు చెబుతోంది. ఇప్పటి వరకు తెలుగు రాష్ట్రాల్లో భూకంపాల రికార్డు కూడా పెద్దగా లేదు. కొద్ది సందర్భాల్లో స్వల్ప భూకంపాలు ప్రజలను భయాందోళనకు గురిచేశాయి. 1969 ప్రకాశం జిల్లా ఒంగోలు ప్రాంతంలో 5.1 తీవ్రత గల భూకంపం వచ్చింది. అది అప్పట్లో రాష్ట్రాన్ని బాగా ఊపేసిందని చెప్పొచ్చు. ఆ తరువాత 1998లో తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్ జిల్లా 4.5 తీవ్రతతో ప్రకంపనలు నమోదు అయ్యాయి. అలాగే హైదరాబాద్‌లో 1984, 1999, 2013లో చిన్న భూకంపాలు మాత్రమే సంభవించగా... ప్రజలు ఒక్కసారిగా భయపడిపోయారు. కానీ ఎలాంటి ఆస్తి నష్టం కూడా సంభవించలేదు. అలాగే శ్రీశైలం డ్యాం పరిసరాల్లో కొన్ని సందర్భాల్లో భూమి కంపించినట్లు రికార్డు అయ్యాయి. అయితే భూకంపాల రాకను కచ్చితంగా అంచనాలు వేయడం ఇప్పటికీ శాస్త్రీయంగా సాధ్యం కాదు కాబట్టి భద్రతా చర్యలు తీసుకోవడం మంచిది. తెలుగు రాష్ట్రాల్లో భారీ భూకంపాలు సంభవించనప్పటికీ ప్రకృతి ఎప్పుడు ఎలా ఉంటుందో చెప్పడం కష్టం కాబట్టి అప్రమత్తంగా ఉండటం మంచిదన్నది అధికారుల మాట.

## హైదరాబాద్?లో ఈదురుగాలులతో వర్షం - ఇబ్బందులు పడ్డ వాహనదారులు

హైదరాబాద్?లో కురుస్తున్న వర్షం - చాలా ప్రాంతాల్లో ఈదురుగాలులతో వాన - గాలి ఉధృతికి పలుచోట్ల విద్యుత్? సరఫరాలో అంతరాయం



హైదరాబాద్?లో ఉన్నట్లుండి సడెన్?గా వాతావరణంలో మార్పు సంభవించి పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. పలుచోట్ల భారీ ఈదురుగాలులతో వాన పడుతోంది. మియాపూర్?, మదీనాగూడ, చందానగర్, లింగంపల్లి, కొండాపూర్, గచ్చిబౌలి, మాదాపూర్, కూకట్‌పల్లి, మేడ్చల్, దుండిగల్ తదితర ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. భారీ గాలులకు పలుచోట్ల చెట్లు విరిగిపడ్డాయి. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. కోఠి, సుల్తాన్ బజార్, అబిడ్స్, నాంపల్లి ప్రాంతాల్లో వర్షం పడే ముందు ఉరుములు, మెరుపులతో ఈదురుగాలి ప్రారంభయింది. వేగంగా వీస్తున్న గాలులతో అటుగా వెళ్లే వాహనదారులు, బాటసారులు ఇబ్బందులు పడ్డారు. జూబ్లీహిల్స్, బంజారాజల్స్, ఫిల్మ్ నగర్ ప్రాంతంలో ఈదురు గాలులతో వర్షం కురిసింది. గాలుల ఉధృతికి ఆ ప్రాంతాల్లో విద్యుత్?కు అంతరాయం ఏర్పడింది. అకస్మాత్తుగా పడుతున్న వర్షంతో వాహనదారులు, పాదచారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షంలోనే తడుచుకుంటూ ద్విచక్ర వాహనాలపై వెళుతున్నారు. సాయంత్రం 6 గంటల వరకు నగరంలోని వివిధ ప్రాంతాల్లో వర్షం కురుస్తుందని వాతావరణ శాఖ అంచనావేసింది. హైదరాబాద్?లో ఇవాళ, రేపు 48 గంటల పాటు ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుందని వాతావరణశాఖ తెలిపింది. తెలంగాణలో మూడు రోజుల పాటు వర్షాలు : రాష్ట్రంలో మూడు రోజుల పాటు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని స్పష్టం చేసింది. ఇవాళ సంగారెడ్డి, వికారాబాద్?, హైదరాబాద్?, రంగారెడ్డి, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్?, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జయశంకర్? భూపాలపల్లి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలను వాతావరణ శాఖ జారీ చేసింది. మరోవైపు రేపు కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్?, జయశంకర్? భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ స్పష్టంగా చెప్పింది.

# దేశానికే రోల్ మోడల్‌గా మంగళగిరి 100 పడకల ఆసుపత్రి

మొదటి పేజి తరువాయి



### దేశంలోనే అత్యుత్తమంగా మంగళగిరి వంద పడకల ఆసుపత్రి నిర్మాణం

ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రిని కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా, దేశంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని మంత్రి నారా లోకేశ్ ఇప్పటికే అధికారులకు దిశానిర్దేశం చేశారు. భవన నమూనాలు, ఆసుపత్రిలో అత్యాధునిక సదుపాయాల కల్పన విషయంలో పలుమార్లు అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. వైద్యులు, సిబ్బంది ప్రశాంత వాతావరణంలో పనిచేసేలా చూడాలన్నారు. ఏడాదిలోగా ఆసుపత్రి నిర్మాణాన్ని పూర్తిచేయాలని గడువు విధించారు.

### 1,15,000 చదరపు అడుగుల్లో ఆసుపత్రి భవన నిర్మాణం

చినకాకాని వద్ద 100 పడకల ఆసుపత్రికి కేటాయించిన 7.35 ఎకరాల్లో 1,15,000 చదరపు అడుగుల్లో అత్యంత విశాలంగా ఆసుపత్రి భవనాన్ని నిర్మించనున్నారు. 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధికి రూ.52.20 కోట్లు వెచ్చించనున్నారు. ప్రస్తుతం జీ ప్లస్ వన్ విధానంలో ఆసుపత్రిని నిర్మిస్తుండగా భవిష్యత్తులో విస్తరించుకునే అవకాశం ఉంది. ఆసుపత్రిలో మెడికల్, సర్జికల్, ఆర్థో, గైనిక్, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జన్ విభాగాలను ఏర్పాటు చేయనున్నారు. వీటితో పాటు 3 ఆపరేషన్ థియేటర్లు, డయాలసిస్ సెంటర్, మంత్రి నారా లోకేష్ గారి సూచనల మేరకు తలసేమియా వార్డు, డీ అడిక్షన్ ఓపీ సెంటర్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు.

### యువగళం హామీని నిలబెట్టుకున్న మంత్రి లోకేశ్

యువగళం పాదయాత్రలో భాగంగా మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఏరియా ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తానని నారా లోకేష్ హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గతేడాది అక్టోబర్ 23వ తేదీన జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ విషయాన్ని కేబినెట్ దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి నారా లోకేష్ ప్రతిపాదనను మంత్రివర్గం ఆమోదించడంతో మంగళగిరి ప్రజల చిరకాల వాంఛ నెరవేరనుంది. తనకు ఎంత ఎక్కువ మెజార్టీ ఇస్తే.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో అంతగా కొట్లాడి మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు తీసుకొస్తానని ఎన్నికల సమయంలో నారా లోకేశ్ పేర్కొన్నారు. అన్నట్లుగా రాష్ట్రంలోనే మూడో భారీ మెజార్టీ సాధించడంతో మంగళగిరి ప్రజలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్నారు.

### మంగళగిరి ప్రజల దశాబ్దాల కల

1986లో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ మంగళగిరిలో ప్రభుత్వ ఆసుపత్రిని ప్రారంభించారు. కాలక్రమేణా ఆసుపత్రి నిరాదరణకు గురికావడంతో కేవలం ఓపీ సేవలకు మాత్రమే పరిమితమైంది. అనేక సంవత్సరాలుగా మంగళగిరి ఆసుపత్రిని వంద పడకల స్థాయికి పెంచాలంటూ ప్రజలు ప్రత్యేక కమిటీలుగా ఏర్పడి డిమాండ్ చేస్తున్నారు. వివిధ సందర్భాల్లో ఆసుపత్రిని అభివృద్ధి చేయాలని ఎంతోమంది పాలకులకు వినతి పత్రాలు సమర్పించారు. అయినా ఫలితం లేదు. మంత్రి నారా లోకేశ్ రాకతో ఆసుపత్రి కల సాకారం కానుంది. మంగళగిరిలో ప్రస్తుతం ఉన్న ఆసుపత్రి భవనం శిథిలం కావడం, ఇతర ఇబ్బందుల నేపథ్యంలో ప్రభుత్వ వైద్యశాలను చినకాకానికి మార్చి వైవీసీ క్యాన్సర్ ఆసుపత్రి స్థలాన్ని కేటాయించడం జరిగింది.

### అభివృద్ధి, సంక్షేమానికి చిరునామాగా మంగళగిరి

దేశంలోనే మంగళగిరి నియోజకవర్గాన్ని నెం.1గా తీర్చిదిద్దేందుకు మంత్రి నారా లోకేష్ అహర్నిశలు కృషి చేస్తున్నారు. దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబాలకు మొదటి విడతలో మూడువేల మందికి శాశ్వత ఇంటి పట్టాలు అందిస్తున్నారు. బహిరంగ మార్కెట్‌లో రూ.వెయ్యి కోట్ల ఆస్తిపై శాశ్వత హక్కు కల్పిస్తున్నారు. భూగర్భ డ్రైనేజీ, భూగర్భ వాటర్ పైప్ లైన్, భూగర్భ గ్యాస్, భూగర్భ కరెంట్ అందించేందుకు త్వరలోనే పనులు ప్రారంభించనున్నారు. వీటితో పాటు చెరువులు, పార్కులు అభివృద్ధి చేయనున్నారు. కళ్యాణ మండపాలు, కమ్యూనిటీ భవనాలు నిర్మించనున్నారు. ఎన్నికలకు ముందే మంగళగిరి నియోజకవర్గ వ్యాప్తంగా 26 అభివృద్ధి, సంక్షేమ పథకాలతో నారా లోకేశ్ ప్రజల మనస్సు గెలుచుకున్నారు.

# చంద్రబాబు ఒక బ్రాండ్ క్రియేట్ చేసుకున్నారు..

మొదటి పేజి తరువాయి

ముఖ్యమంత్రి కొనియాడారు. రైతు బాంధవుడిగా ప్రజలు వైఎస్‌ను గుర్తుంచుకుంటారని, అలాగే ఇవాళ తాను క్రియేట్ చేసిన తన బ్రాండ్ 'యంగ్ ఇండియా' మహాత్ముడి స్ఫూర్తితో యంగ్ ఇండియా బ్రాండ్‌ను తెలంగాణలో క్రియేట్ చేసుకున్నామని అన్నారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని, అందుకే ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ అనేది మా బ్రాండ్ అని, నిరుద్యోగుల్లో సాంకేతిక నైపుణ్యంలో శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసుకున్నామన్నారు.

### దేశంలోనే ది బెస్ట్ యూనివర్సిటీ..

ఆనంద్ మహేంద్రను యూనివర్సిటీకి చైర్ పర్సన్‌గా నియమించుకున్నామని, ఇవాళ యూనివర్సిటీలో చేరిన ప్రతీ విద్యార్థికి ఉద్యోగ భద్రత ఉందని, దేశంలోనే ది బెస్ట్ యూనివర్సిటీగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వచ్చే ఒలంపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, అకాడమీని ఏర్పాటు చేసుకోబోతున్నామని చెప్పారు. ప్రతీ నియోజకవర్గంలో 25 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామన్నారు. ప్రాథమిక స్థాయిలోనే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చుకోకపోవడంతో విద్యార్థుల సంఖ్య తగ్గుతుతోందన్నారు. ఒకటో తరగతి నుంచి ఉన్న ప్రభుత్వ స్కూల్స్



విధానంలో మార్పులు తీసుకొచ్చి ప్రీ-స్కూల్ విధానాన్ని తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. సైనిక్ స్కూల్‌కు ధీటుగా పోలీస్ స్కూల్‌ను తీర్చి దిద్దాలని.. ఇందుకు కావాల్సిన నిధులు ప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధంగా ఉందని సీఎం స్పష్టం చేశారు. పోలీస్ స్కూల్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దడం మనందరి బాధ్యతని.. సామాజిక బాధ్యతగా ప్రైవేటు కంపెనీలు పోలీస్ స్కూల్‌కు ఆర్థిక సాయం అందించాలని కోరారు. పోలీస్ స్కూల్ కోసం రూ. 100 కోట్ల కార్పస్ ఫండ్ క్రియేట్ చేసుకోవాలని.. ఇందుకు అవసరమైన అనుమతులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# హైదరాబాద్‌కు భారీ వర్ష సూచన..

భారీ వర్ష సూచన నేపథ్యంలో జీహెచ్ఎంసీని హైదరాబాద్ వాతావరణ శాఖ అప్రమత్తం చేసింది. గ్రేటర్ హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే ఈదురుగాలులతో కూడిన వర్షం కురుస్తోంది. రాగల గంటలో ఈదుగుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉంది.

### మరో రెండు, మూడు రోజులు

పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తన ప్రభావంతో రాగల రెండు, మూడు రోజుల పాటు వాతావరణం ఇదే విధంగా ఉండే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు అలర్ట్ జారీ చేశారు. మరోవైపు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వాతావరణం ఒక్కసారిగా చల్లబడిపోయింది. కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే ఈదురుగాలుతో కూడిన వర్షం కురుస్తోంది. మేడ్చల్, రంగారెడ్డి జిల్లాలో పరిధిలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదరుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో జీహెచ్ఎంసీ యంత్రాంగం పూర్తిగా అప్రమత్తమైంది. డీఆర్ఎఫ్ బృందాలతో పాటు మాన్‌సూన్ బృందాలను కూడా సిద్ధం చేసి పెట్టారు. వర్షాలకు నీరు నిలిచిపోకుండా ఉండేందుకు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు.

### ఎంత దారుణం.. మహిళను వివస్త్రను చేసి ఆపై అత్యవసరమైతేనే

అయితే మరో గంటలో వర్షం పడనుండటంతో అప్పుడే ఆఫీసుల నుంచి ప్రజలు ఇళ్లకు బయలుదేరనున్న నేపథ్యంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యే అవకాశం ఉంది. రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో మాన్‌సూన్ టీంను సిద్ధం చేశారు. అకాల వర్షం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జీహెచ్ఎంసీ అధికారులు హెచ్చరిస్తున్నారు. అత్యవసరమైతే తప్ప అనవసరంగా ఎవరూ బయటకు రావొద్దంటూ బల్దియా అధికారులు చెబుతున్నారు.




### ఏపీలోనూ

అలాగే తెలంగాణతో పాటు ఏపీలో కూడా ఈరోజు, రేపు కూడా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉంది. ఉత్తర, దక్షిణ, కోస్తాలో ఈరోజు, రేపు వర్షాలు కురిసే అవకాశం ఉందని అ వ ం ా వ తి వాతావరణ కేంద్రం తెలిపింది. అలాగే గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశం ఉందని, అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. అటు రాయలసీమ జిల్లాలోనూ నేడు, రేపు తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు పడే అవకాశం ఉంది. సీమలోనూ గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని.. ఉరుములు, ఈదురుగాలులతో కూడిన వర్షం పడుతుందని వాతావరణ శాఖ పేర్కొంది.

# ఒంటిమిట్ట కోదండ రామయ్య దర్శనానికి సీఎం చంద్రబాబు పూర్తి షెడ్యూల్ ..!

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రేపు మధ్యాహ్నం విజయవాడ ఎయిర్పోర్ట్ నుండి బయలుదేరి సాయంత్రం 3:30 గంటలకు కడప ఎయిర్పోర్ట్ కి చేరుకుంటారు. అక్కడి నుండి ఒంటిమిట్టలోని టీటీడీ గెస్ట్ హౌస్ కు చేరుకుని విశ్రాంతి తీసుకుంటారు. సాయంత్రం 5 గంటలకు సీఎం నారా చంద్రబాబు నాయుడు మరియు ఆయన సతీమణి నందమూరి భువనేశ్వరి, ఒంటిమిట్టలోని ప్రసిద్ధ శ్రీ కోదండ రామస్వామి దేవస్థానానికి వెళ్లి స్వామి వారి దర్శనం చేసుకుంటారు. దర్శనం అనంతరం 6 గంటల నుండి 6:30 వరకు పట్టు వస్త్రాలు సమర్పించే కార్యక్రమంలో పాల్గొంటారు. అదే రోజు 6:45 గంటల నుండి 8:30 గంటల వరకు ఆలయంలో జరిగే సీతారాముల కళ్యాణోత్సవంలో సీఎం పాల్గొంటారు. అనంతరం 8:40కి తిరిగి టీటీడీ గెస్ట్ హౌస్ కు చేరుకుంటారు. అక్కడే రాత్రి బస చేస్తారు. తర్వాతి రోజు అంటే ఏప్రిల్ 12 ఉదయం 9 గంటలకు, కడప ఎయిర్పోర్ట్ నుండి విజయవాడకు బయలుదేరతారు. అనంతరం ఉదయం 10:30కి విజయవాడ ఎయిర్పోర్ట్ నుండి నేరుగా ఉండవల్లి నివాసానికి చేరుకుంటారు. ఈ పర్యటనలో భాగంగా ఒంటిమిట్టలో జరిగే కళ్యాణోత్సవంలో ముఖ్యమంత్రి దంపతుల విచ్చేసే సందర్భంగా జిల్లా అధికార యంత్రాంగం భారీ ఏర్పాట్లు చేసినట్లు సమాచారం. భద్రత, ట్రాఫిక్ మరియు ఇతర సౌకర్యాలపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారు.



మార్పు కోసం...
మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL

## సంపాదకీయం

# విద్యావిధానాన్ని రాజకీయం చేయకండి!

ప్రపంచంలో ఎన్నో దేశాల్లో అక్షర జ్ఞానం అడుగులు పడకముందే మనం నలంద, తక్షశిల విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యను అభ్యసించాం. మన ఆచార వ్యవహారాలన్నింటిలో శాస్త్ర విజ్ఞానం నిగూఢంగా నిక్షిప్తమై ఉంది. ఇంతటి గొప్ప వారసత్వాన్ని సొంతం చేసుకున్న భారతీయ విద్య విదేశీ దండయాత్రలతో తన ప్రాభవం కోల్పోయింది. ముఖ్యంగా దాదాపు రెండు శతాబ్దాల ఆంగ్లేయుల పాలనలో మన విద్యా వ్యవస్థ తీవ్రంగా విధ్వంసమైంది. స్వాతంత్ర్యం వచ్చాక కూడా దురదృష్టవశాత్తూ ఆంగ్లేయులు అందించిన విద్యావిధానాలనే కొనసాగిస్తూ వచ్చాం. భారతీయతకు పెద్దపీట వేసి మనదైన సొంత విద్యావిధానాన్ని రూపొందించుకోవడంలో విఫలమయ్యాం. 1948లో స్వేచ్ఛాయుత భారతదేశ అవసరాలను తీర్చే విద్యా వ్యవస్థను నిర్మించే నిమిత్తం రాధాకృష్ణన్ కమిషన్ ఏర్పాటైంది. బ్రిటిష్, మెకాలే విద్యా విధానాలను రూపుమాపి, భారతీయ విలువలతో కూడిన విద్యావిధానం ప్రవేశపెట్టేందుకు మంచి అవకాశం ఈ కమిషన్‌కు లభించింది. కానీ, నాటి సామాజిక పరిస్థితులు, రాజకీయ సమీకరణాలు తదితర కారణాలతో అది సాధ్యపడలేదు. రాజ్యాంగ సభలో అధికార భాషపై చర్చ జరిగినప్పుడు హిందీని అధికారిక భాషగా ప్రకటించాలని చాలామంది సిఫార్సు చేశారు. జవహర్‌లాల్ నెహ్రూ 'హిందుస్థానీ' (హిందీ, ఉర్దూ కలిసి ఉండే భాష)ని సూచించారు. చివరకు మున్షీ%-%అయ్యంగార్ ఫార్ములా ప్రకారం దేశంలో అత్యధిక మంది మాట్లాడే హిందీని అధికారిక భాషగా నిర్ణయించారు. హిందీతో పాటు ఒక పదేళ్ల వరకు ఇంగ్లీష్‌ను కూడా అధికార భాషగా అమలు చేయాలని, పదేళ్ల తర్వాత కేవలం హిందీని అధికార భాషగా కొనసాగించాలని నిర్ణయించారు. పదేళ్ల అనంతరం 1958 ప్రాంతంలో హిందీయేతర రాష్ట్రాల్లో ముఖ్యంగా తమిళనాడులో హిందీ వ్యతిరేక ఆందోళనలు జరిగాయి. అదే సమయంలో ఉత్తర భారతదేశంలో 'అంగ్రేజీ హటావో' నినాదాలు మిన్నంటాయి. ఈ నేపథ్యంలో నాటి ప్రధాని నెహ్రూ 1961లో రాష్ట్రాల ముఖ్యమంత్రులతో 'చీఫ్ మినిస్టర్స్ కాన్ఫరెన్స్' నిర్వహించారు. ఆ కాన్ఫరెన్సులోనే త్రిభాష సూత్రం ప్రతిపాదన వచ్చింది. దాని ప్రకారం పదేళ్ల వరకే అని ముందుగా అనుకున్నప్పటికీ, ఇప్పటికీ అధికార భాషగా ఇంగ్లీషును కొనసాగిస్తూ వచ్చారు. త్రిభాష సూత్రం ప్రకారం హిందీ, ఇంగ్లీషుతో పాటు మరొక భాష, అంటే ఆయా ప్రాంతం మాతృభాషను సబ్జెక్టులుగా ప్రవేశపెట్టారు. నాడు నెహ్రూ ప్రవేశపెట్టిన త్రిభాషా సూత్రాన్ని నేడు మోదీ ప్రభుత్వం మరింత మెరుగుపరిస్తే, దానిని తప్పుబట్టడం అర్థరహితం. 1964లో ఏర్పాటైన కోఠారీ కమిషన్ 1966లో నివేదికను సమర్పించింది. దీని ఆధారంగా స్వతంత్ర భారతంలో 1968లో తొలిసారి జాతీయ విద్యావిధానం రూపొందించారు. 1986లో నాటి జాతీయ విద్యావిధానంలో కొన్ని సవరణలు తీసుకొచ్చారు. మరిన్ని మార్పుల కోసం 1990లో రామ్మూర్తి కమిటీ ఏర్పాటైంది. 2005లో ఏర్పాటైన నాలెడ్జ్ సెంటర్ ఆఫ్ ఇండియా 2009లో తన నివేదికను సమర్పించింది. ఇవన్నీ ఆంగ్లేయుల ఆలోచన విధానంలో జరిగిన ప్రయత్నాలే. వీటిలో విద్యలో భారతీయ మూలాలను పాదుకొల్పాలన్న దృక్పథం కొరవడింది. ప్రధానమంత్రి మోదీ నేతృత్వంలో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం వలస పాలకుల వాసనలను వదిలించుకునే దిశగా అనేక చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో భారతీయ విజ్ఞానానికి పెద్దపీట వేస్తూనే, ప్రస్తుత ఏఐ జనరేషన్ అవసరాలనూ తీర్చేలా, కస్తూరి రంగన్ నేతృత్వంలో విస్తృత సంప్రదింపుల తర్వాత నూతన జాతీయ విద్యా విధానం%-%2020 (ఎన్ఈపీ%-%2020)ను ప్రవేశపెట్టింది. మోదీ ప్రభుత్వం ఏం చేసినా తప్పుబట్టడమే పనిగా పెట్టుకున్న కొందరు సూడో మేధావులు, కొన్ని పార్టీలు యథావిధిగా ఎన్ఈపీ%-%2020 పైనా విమర్శలు ఎక్కుపెట్టాయి. త్రిభాషా సూత్రం, విద్యను కేంద్రీకృతం చేయడం, మతం రంగు పులమడం అన్న మూడు 'లోపాలు' వారికి ప్రధానంగా కనిపించాయి. త్రిభాషా సూత్రాన్ని బూచిగా చూపి, హిందీయేతర రాష్ట్రాలపై కేంద్రం హిందీని, సంస్కృతాన్ని రుద్దుతుందంటూ తప్పుడు ఆరోపణలతో ప్రజల్లో భావోద్వేగాలు రెచ్చగొడుతున్నారు. త్రిభాష సూత్రం ప్రస్తుత ఎన్ఈపీ%-%2020 తీసుకొచ్చినదేమీ కాదు, గతంలో ఉన్న విధానమే. ఇంకా చెప్పాలంటే పాత పద్ధతిని మరింత మెరుగుపర్చింది. పాత విధానంలో హిందీ, ఇంగ్లీష్ తప్పనిసరి చేసి మాతృభాష కోసం మరొక భాషను ఎంచుకునే అవకాశం ఇస్తే, ఇప్పుడు కనీసం రెండు భారతీయ భాషలను తప్పనిసరి చేస్తూ ఏవైనా మూడు భాషలనూ ఎంచుకునే అవకాశం విద్యార్థులకు కల్పిస్తుంది. ఉదాహరణకు హైదరాబాదులో చదువుకునే ఒక బెంగాలీ విద్యార్థి ఇంగ్లీషుతో పాటు తెలుగు, బెంగాలీ భాషలను ఎంచుకోవచ్చు, లేదా హిందీ, తెలుగు, బెంగాలీ భాషలను ఎంచుకోవచ్చు. 3%-%8 ఏళ్ల వరకు మాతృభాషలోనే విద్యా బోధన జరగాలని ఎన్ఈపీ%-%2020 ప్రతిపాదిస్తుంది. మాతృభాషలో బోధన జరిగితే విద్యార్థి పాఠ్యాంశాన్ని తొందరగా, సమగ్రంగా అకళింపు చేసుకోగలుగుతాడు. ఇతర భాషలో బోధన జరిగితే విషయాలను అర్థం చేసుకోవడం కన్నా, భాషను అర్థం చేసుకోవడమే పెద్ద సవాలుగా మారుతుంది. ముప్పు ఎదుర్కొంటున్న గిరిజన భాషల్లోనూ విద్యా బోధన జరగాలనేది మోదీ ప్రభుత్వం ఆకాంక్ష. తద్వారా ఆయా గిరిజన విద్యార్థులకు పాఠ్యాంశాలు సులువుగా అర్థమవడమే కాకుండా, గిరిజన భాషను పరిరక్షించవచ్చు అనేది అభిప్రాయం. ఇప్పటివరకు ఇంగ్లీష్‌లోనే అందుబాటులో ఉన్న మెడిసిన్, ఇంజనీరింగ్ వంటి సబ్జెక్టులను సైతం భారతీయ భాషల్లోనూ తీసుకురావాలని మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.

# జ్యోతిరావు పూలే సమానత్వపు శిల్పి, శోధనకు శక్తి : డా. భీమ్ రాజ్...

(మరో ఉదయం) : ఒక మనిషి జీవితమే సమాజాన్ని మార్చగలదా? సమాజపు వర్గీకరణలే చీల్చిన భిన్నతను ముడిపెట్టి, సమానత్వపు వేదికను నిర్మించగలదా? ఈ రెండు ప్రశ్నలకూ సమాధానంగా నిలిచిన మహోన్నతుడు %-% మహాత్మా జ్యోతిరావు గోవింద్ రావు పూలే.

### ఆదికాలం అసమాన సమాజంలో జననం :-

జ్యోతిరావు పూలే 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలోని కాటగున్ గ్రామంలో జన్మించారు. ఆయన "మాలి" కులానికి చెందినవారు – పువ్వులు అమ్ముకునే ) వృత్తి చేయు సామాజికంగా అణగారిన వర్గానికి చెందిన కుటుంబం. బాల్యంలోనే తల్లి చిమణాబాయి మరణించగా, తండ్రి గోవింద్ రావు గారు అతనిని పరితాపంలో కాకుండా పరిమితి మధ్య ఆశయానికి నడిపించారు. అప్పటి బ్రాహ్మణాధిక్య సమాజంలో "తలుపు ఎరగని తలిత వర్గం"కు జ్యోతిరావు పూలే ప్రతినిధిగా ఎదిగారు. ఇది కుల ఆధారిత వివక్షను సూచించే ఒక రూపకాల అభివ్యక్తి. "తలుపు ఎరగని" అంటే ు ప్రవేశం లేని, అవకాశం ఇవ్వని, విస్మరించబడిన అనే భావన. "తలిత వర్గం" అంటే ు తక్కువ కులస్థాయి, సమాజంలో అణచివేయబడిన శ్రేణి (అణగారిన వర్గం). కావున, "తలుపు ఎరగని తలిత వర్గం" అనగా సామాజిక, ఆర్థిక, శిక్షణ, రాజకీయ రంగాలలో ప్రవేశానికి తలుపులు (అవకాశాలు) పూర్తిగా మూసివేయబడ్డ ు అణచివేయబడిన వర్గం. వీరికి విద్య, హక్కులు, గౌరవం వంటి విషయాల్లో ఏ తరహా అవకాశాలు ఉండేవి కావు.

### క్రైస్తవ మిషనరీ సంస్థ సహాయంతో - విద్యాభ్యాసం :-

మన దేశంలో కులమతాలను, వర్ణ వివక్షతను బీసీ, ఎస్సీ, ఎస్టీ పేద వర్గాలు ఎక్కువగా ఎదుర్కొంటూ మనిషిని మనిషిగా చూడని అ రోజుల్లో ఒక క్రైస్తవ మిషనరీ సంస్థ జ్యోతిరావు పూలే గారిని అక్కున చేర్చుకుంది. ఆ సంస్థ సహాయంతో అంగ్లో-స్కాటిష్ క్రైస్తవ మిషనరీ పాఠశాలలో విద్య ప్రారంభించిన పూలే, అక్కడే "సమానత్వం" అనే భావనతో తొలిసారి పరిచయం అయ్యారు. చదువు కేవలం ధనికులకు, బ్రాహ్మణులకు మాత్రమే అన్న సమాజ భ్రాంతిని తొలగించాలన్న ఆకాంక్ష అక్కడే మొదలైంది. చదువు పూర్తయ్యాక ఆ విద్యను అణగారిన వర్గాలకు అందించాలన్న మానవతా సంకల్పం జ్యోతిరావు పూలే గారిని కదిలించింది.

### వివక్షతకు వ్యతిరేకంగా తన జీవితాన్ని అంకితం.

జ్యోతిరావు పూలే గారి విద్యాభ్యాసంలోనూ, జీవనవిధానంలోనూ అణచే వ్యవస్థ వెంబడించింది. పాఠశాలలో బ్రాహ్మణ విద్యార్థుల తల్లిదండ్రులు అంటారని క్షుద్రుడైనా జ్యోతిరావు పూలే గారితో పాటు తమ పిల్లలు చదవరాదంటూ అభ్యంతరాలు చెప్పేవారు. అయినా జ్యోతిరావు పూలే గారి చదువు నడక ఆగలేదు. అర్హత గలవారు కాదు, అవకాశం దక్కనివారు ఇదే ఆయన ధ్యేయం.

### అతని ప్రసిద్ధ వాక్యమిది:

"విద్య లేక అభివృద్ధి లేదు, అభివృద్ధి లేక స్వాతంత్ర్యం లేదు, స్వాతంత్ర్యం లేక స్వాభిమానం లేదు."

### సవిత్రిబాయి పూలే సమానతలో సారధి :-



1840లో సవిత్రిబాయి పూలేను వివాహమాడిన జ్యోతిరావు, ఆమెను స్వయంగా చదివించారు. ఆమెను భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దారు. ఇద్దరూ కలిసి 1848లో పుణేలో తొలిబాలికా పాఠశాల స్థాపించి, "విద్య అందరికీ" అనే నినాదాన్ని కార్యరూపం దించారు. ఇది కేవలం విద్యా కేంద్రం కాదు %-% అది సామాజిక మార్పు కేంద్రం.

సత్యశోధక సమాజ్ అణగారిన వర్గాల అవగాహన :-

1873లో సత్యశోధక సమాజ్ అనే సంస్థను స్థాపించారు. ఇది:

కులవ్యవస్థను వ్యతిరేకించింది

బ్రాహ్మణాధిపత్యాన్ని ప్రశ్నించింది

శుద్ర, అతిశుద్ర వర్గాలకు స్వీయగౌరవాన్ని నూరిపోసింది

వివాహ, పూజా విధులలో బ్రాహ్మణ ఆధిపత్యాన్ని తొలగించే ప్రయత్నం చేసింది.

### పూలే స్పష్టంగా చెప్పారు :-

"వివక్షత మనిషిని మానవత్వం నుండి దూరం చేస్తుంది. ఒకరి మానవత్వాన్ని చిన్నగా చూసే సమాజం, దానికే శాపంగా మారుతుంది."

### సాహిత్య రచన మౌనం కాదు, ఉద్యమం :-

పూలే గారి రచనలు పాఠ్య పుస్తకాలుగా కాకపోయినా, ఆలోచన పాఠాలుగా నిలిచాయి:

గులాం గిరి (1861): దాస్య వ్యవస్థపై తీవ్ర విమర్శ.

శుద్ర పూరణ: శుద్రుల చరిత్రను ప్రతిపాదిస్తూ, బ్రాహ్మణాధికార భావనల్ని తిప్పికొట్టిన రచన.

సర్వజనిక సత్య ధర్మ పుస్తక: సమానత్వ ధర్మానికి మార్గదర్శక గ్రంథం.

### ఆఖరి రోజులు మరియు వారసత్వం :-

జ్యోతిరావు పూలే 1890 నవంబర్ 28న తుదిశ్వాస విడిచారు. కానీ ఆయన ఆశయాలు నేడు కూడా ప్రాముఖ్యాన్ని పొందుతున్నాయి. వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలనే ఆకాంక్షతో ఉన్న ప్రతి ఒక్కరూ పూలే గారి వారసులు అని చెప్పవచ్చు. మరియు ఆయన జయంతి రోజును దేశవ్యాప్తంగా సమాజ హక్కుల దినోత్సవంగా పాటిస్తున్నారు.

### ఆధునిక సమాజానికి సందేశం :-

జ్యోతిరావు పూలే జీవితం మనకు తెలియజేస్తున్నది %-% ఒక వ్యక్తి, తన ఆలోచనల ద్వారా సమాజాన్ని ఎలా మార్చగలడో. సమానత్వం కోసం ఉద్యమించాలంటే దేనిపైనా ప్రశ్నించగల ధైర్యం ఉండాలి. అదే ధైర్యాన్ని, అదే దృష్టిని ఆయన చూపించారు.

### ముగింపు :-

11-4-2025 నాడు జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా వారి జీవితం అనేది ఒక సామాజిక వేదికపై వెలిగిన దీపం వంటిది అది కేవలం కాంతి కాదు, మార్గదర్శకత్వం. ఆయన చూపిన దారిలో నడవటం, ఆయన కలల్ని సాకారం చేయటం మన బాధ్యత.

### రచన :-

డాక్టర్ డి. భీంరాజ్. అసిస్టెంట్ రిజిస్ట్రార్. మహాత్మా జ్యోతి రావు పూలే జాతీయ అవార్డు గ్రహీత 2019


# గవర్నర్లు ఈసారైనా గ్రహిస్తారా?



ఎన్నికైన ప్రభుత్వాలను బేఖాతరు చేస్తూ తరచు ఇబ్బందులు సృష్టించే గవర్నర్లకిది శరాఘాతం. శాసనసభ ఆమోదించిన పది బిల్లులపై ఆమోదముద్ర వేయకుండా, రాష్ట్రపతి పరిశీలనకు పంపకుండా దీర్ఘకాలం పెండింగ్‌లో పెట్టిన తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి తీరును తప్పుబట్టడమేకాక ఆ బిల్లులన్నీ ఆమోదించినట్టుగా భావిస్తూ సర్వోన్నత న్యాయస్థానం మంగళవారం వెలువరించిన తీర్పు అసాధారణమైనది. రాజ్యాంగంలోని 142వ అధికరణ కింద తనకు దఖలు పడిన విశేషాధి కారాలను వినియోగించుకుని సుప్రీంకోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. తాము ఎన్నికైన ప్రభుత్వాల కన్నా అధికులమని భావించటం, వివాదాస్పద వ్యాఖ్యలు చేసి ప్రభుత్వాలను ఇరకాటంలో పెట్టడం చాన్నాళ్లుగా కొందరు గవర్నర్లలో కనిపిస్తున్న ధోరణి. తనముందుకొచ్చే ఈ మాదిరి కేసులపై విచారిస్తున్నప్పుడూ లేదా తీర్పు వెలువరించినప్పుడూ ఈ ప్రవర్తన సరికాదని సుప్రీంకోర్టు చెబుతూనే వచ్చింది. వేరే రాష్ట్రాలకు సంబంధించి తీర్పు వచ్చినప్పుడైనా తమ అధికారాలేమిటో, పరిమితు లేమిటో తెలుసుకుని మెలగటం, ప్రవర్తనను సవరించుకోవటం విజ్ఞత అనిపించుకుంటుంది. కానీ అదెక్కడా కనబడటం లేదు. అలాగని గవర్నర్లంతా ఈమాదిరిగానే ఉంటున్నారని అనుకోనవసరం లేదు. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ఒకే పార్టీ అధికారంలో వున్నచోట ఎలాంటి సమస్యలూ కన బడవు. వ్యక్తులుగా హుందాతనాన్ని ప్రదర్శించే గవర్నర్లు విపక్ష ప్రభుత్వాల ఏలుబడిలోని రాష్ట్రాల్లో సాఫీగా పనిచేసుకుపోతున్నారు. ఎటొచ్చీ కొందరు గవర్నర్లు మాత్రం వింత పోకడలు పోతున్నారు. తమిళనాడు శాసనసభ ఆమోదించి గవర్నర్ రవి వద్ద పెండింగ్‌లో వున్న పది బిల్లుల్లో జనవరి 2020 నాటిది కూడా ఉందంటే ఆశ్చర్యం కలుగుతుంది. అంతేకాదు... ఈ బిల్లుల్లో చాలాభాగం ఒకసారి అసెంబ్లీలో ఆమోదం పొంది గవర్నర్ తిరస్కారానికి గురై రెండోసారి అసెంబ్లీ ఆమోదం పొంది వచ్చినవి. రాజ్యాంగ నిబంధన ప్రకారం ఒక బిల్లు తన సంతకం కోసం వచ్చినప్పుడు గవర్నర్ దాన్ని ఆమోదించటమో, తిరస్కరించటమో, రాష్ట్రపతి పరిశీలనకు పంపడమో చేయాలి. అంతేతప్ప నెలల తరబడి తొక్కిపెట్టి వుంచ కూడదు. ఈ సంగతిని రెండేళ్లనాడు పంజాబ్ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై తీర్పు వెలువరిస్తూ సుప్రీంకోర్టు తెలియజేసింది. అక్కడి గవర్నర్ ఏకంగా 12 బిల్లుల్ని దీర్ఘకాలం పెండింగ్‌లో ఉంచారు. తన ఆమోదముద్ర కోసం వచ్చిన బిల్లుపై 'సాధ్యమైనంత త్వరగా' గవర్నర్ నిర్ణయం తీసుకోవాలని, పునఃపరిశీలన అవసరమని భావిస్తే ఆ సంగతి తెలియజేయాలని అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల ధర్మాసనం స్పష్టం చేసింది. రాజ్యాంగంలోని 200వ అధికరణ సైతం ఈ సంగతే చెబుతోంది. బిల్లు సక్రమంగా లేదని, స్పష్టత కొరవడిందని లేదా రాజ్యాంగ నిబంధనలను అతిక్రమిస్తోందని గవర్నర్ భావిస్తే దాన్ని తిప్పిపంపొచ్చు. గవర్నర్ ఇచ్చిన సలహాను అంగీకరించి బిల్లుకు సవరణలు చేయటమా లేక యథాతథంగా దాన్నే మరోసారి ఆమోదించి పంపటమా అనేది శాసనసభ ఇష్టమని ఆ అధికరణ తేటతెల్లం చేస్తోంది. రెండోసారి వచ్చిన బిల్లును గవర్నర్ ఆమోదించి తీరాలని లేదా రాష్ట్రపతి పరిశీలనకు పంపాలని చెబుతోంది. నిబంధనలుఇంత స్పష్టంగా ఉన్నప్పుడు రవి ఇష్టానుసారం ప్రవర్తించటం అనుచితం. పంజాబ్ కేసులో ఇచ్చిన తీర్పును గవర్నర్లు బేఖాతరు చేస్తున్నారని గమనించటం వల్లే... ఆమోదం కోరుతూ తమ వద్దకొచ్చిన బిల్లు విషయంలో గవర్నర్లు ఎలా మెలగాలో తాజా తీర్పులో సుప్రీంకోర్టు ధర్మాసనం నిర్దేశించాల్సి వచ్చింది. రాష్ట్రపతి పరిశీలనకు పంపదల్చుకున్న బిల్లుల్ని గరిష్ఠంగా మూడు నెలలు మించి తమవద్ద ఉంచుకోరాదని, పునఃపరిశీలనకొచ్చిన బిల్లునైతే వెంటనే ఆమోదించాలని లేదా గరిష్ఠంగా నెల రోజుల్లోపల సమ్మతి తెలపాలని ధర్మాసనం తెలిపింది. తొలిసారి వచ్చిన బిల్లుకూ, రెండోసారి పంపిన బిల్లుకూ వ్యత్యాసం ఉన్నపక్షంలో మాత్రమే ఇందుకు మినహాయింపు వుంటుంది. ప్రజాస్వామ్యంలో ప్రజలెన్నుకున్న ప్రభుత్వాలకు అధికారాలుండాలి. కానీ ఆ ప్రభుత్వాలపట్ల ఏర్పర్చుకున్న అభిప్రాయంతో ఈ అధికారాలకు అవరోధాలు కల్పించాలని చూడటం రాజ్యాంగ ధిక్కరణ అవుతుందని గవర్నర్లు గ్రహించటం లేదు. అరుణాచల్‌ప్రదేశ్ అసెంబ్లీ కేసులో 2016లో ఇచ్చిన తీర్పులో ఈ సంగతిని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. తన ఆమోదం కోసం వచ్చిన బిల్లులపై 'సాధ్యమైనంత త్వరగా' నిర్ణయం తీసుకోవాలని పంజాబ్ కేసు విషయంలో సుప్రీంకోర్టు చెప్పినప్పుడే రవి అప్రమత్తమై తన పరిమితులను గుర్తెరిగి వుంటే తాజా తీర్పులో నిర్దిష్ట గడువు నిర్దేశించాల్సిన అవసరం ఉండేది కాదు. తమ ప్రవర్తనవల్ల రాజ్యాంగ పదవికుండే ఔన్నత్యాన్ని పలచన చేస్తున్నామని గవర్నర్లు ఇకనైనా గుర్తెరగాలి. కేంద్రంలో రాష్ట్రపతి మాదిరే రాష్ట్రాల్లో గవర్నర్లు కూడా రాజ్యాంగానికి అనుగుణంగా కొన్ని అధికారాలు, బాధ్య తలు కలిగివుంటారు. కానీ రాష్ట్రపతి తరహాలో వారు ఎన్నిక కారు. కేంద్ర కేబినెట్ సలహా మేరకు రాష్ట్రపతి వారిని నియమిస్తారు. రాజకీయ నాయకులు గవర్నర్లు కావటంవల్లే సమస్యలొస్తున్నాయని సుప్రీంకోర్టు భావించి భిన్నరంగాల్లో నిపుణులైనవారిని ఈ పదవికి ఎంపిక చేయాలని గతంలో సూచించింది. కానీ కేంద్రంలోని పాలకులకు నచ్చినవారే ఈ కోటాలో ఎంపికవుతారు గనుక ఆ నిపు ణులు రాజకీయాలకు అతీతంగా ఏమీవుండరు. రాజకీయంగా గవర్నర్లకు ఎలాంటి అభిప్రాయా లున్నా రాజ్యాంగ పదవిలో ఉంటున్నవారిగా అందుకు అనుగుణంగా మెలగటం నేర్చుకోవాలి. పదే పదే న్యాయస్థానాలతో చెప్పించుకోవటం మర్యాద కాదని తెలుసుకోవాలి.

# చెట్లు కుములుతున్న దృశ్యం

నగరం అప్పుడప్పుడే మేలుకుంటున్న వేళ డాబా మీదికి వెళ్ళి చూడండి: ఎప్పుడు మేలుకున్నాయో తెలియదు, ఎలా వచ్చాయో తెలియదు, చుట్టూ ఉన్న పెద్ద పెద్ద చెట్ల మీద, చిన్న చిన్న మొక్కల మీద, ఎక్కడబడితే అక్కడ చిన్నాపెద్దా పక్షులు, రంగురంగుల బుల్లి బుల్లి పిట్టలు! అవి నిర్విరామంగా కిచకిచల ధ్వనులు చేస్తూనే ఉంటాయి. అవి వాటితో అవి మాట్లాడుకోవడంబీ ఒకరి ఉల్లాసాన్ని ఒకరు పంచుకోవడంబీ కొమ్మమీంచి కొమ్మకు, ఆకుమీంచి ఆకుకు గెంతుతాయి,మందారపుష్పాల మెత్తని కేసరకాండాన్ని పట్టుకుని ఊగుతాయి. అది వాటి క్రీడావినోదం. అది కూడా కాసేపే! ఉషఃకాలపు పిల్లగాలులు చల్లచల్లగా వీస్తున్నప్పుడు, సూర్యుడు పూర్తిగా పొడుచుకు రానప్పుడు, పరిసరాలు వేడెక్కనప్పుడు, మరీముఖ్యంగా మానవ సంచారం మొదలవనప్పుడు! ఆ తర్వాత అవి అదృశ్యం! ఎక్కడికెడతాయో తెలియదు, రోజంతా ఎక్కడుంటాయో తెలియదు! వాటి గురించి ఎప్పుడైనా క్షణకాలం ఆలోచించి చూడండి, అప్పుడేమనిపిస్తుంది? బహుశా, ఎప్పుడో వేల సంవత్సరాల క్రితం మానవ ధూర్తరాష్ట్రులతో ఆడిన జూదంలో ఓడిపోయి జనారణ్యంగా మారిన తమదైన అరణ్యంలోనే అజ్ఞాతవాసం చేస్తున్న పాండవుల అనంత సంతతి కాదుకదా అనిపిస్తుంది. అవి రోజూ పొద్దుటే కాసేపు తమ కొమ్మల మీద, తమ ఆకుల మధ్య ఇంద్రధనువుల్ని ఆవిష్కరిస్తూ కోలాహలంగా తిరుగుతూ ఉంటే ఆ చెట్లకెంత సంబరం! ఆ చెట్లూ, పిట్టలూ ప్రకృతి చరిత్ర పుటల్లోని తమ గురించిన అధ్యాయాలను మనిషి నిర్దాక్షిణ్యంగా చెరిపేసి పూర్తిగా సొంత అధ్యాయాలతో నింపేసుకున్న తర్వాత, కేవలం ప్రాచీన స్మృతులుగా మారిన తమ అనుబంధం గురించిన ఊసులు ఆ కాసేపూ నెమరేసుకుంటాయి కాబోలు! పక్షులతో పోల్చితే చెట్ల పరిస్థితి మరీ ఘోరం. అవి ఎగరనూ లేవు, ఆపైన వాటివి భారీకాయాలు కనుక అజ్ఞాతవాసయోగం కూడా వాటికి లేదు. తమ కొమ్మల మీద, తమ వేళ్ళ మీద మనిషి గొడ్డలి వేటు ఏ క్షణంలో పడుతుందో నన్న నిత్యభయగ్రస్త జీవితాన్ని నిలువు కాళ్ళమీద గడపక తప్పదు. చెట్లు కూలుతున్న దృశ్యం గురించి, రాక్షసుని వెన్నెముకపై ప్రతిష్ఠించిన నగరం గురించి, నగరంలో మనిషి కంటక శరీరుడిగా మారడం గురించి, సర్వత్రా వినిపించే కఠోర శబ్దాలు,ధ్వంసక్రీడ, దగ్ధక్రీడల గురించి, పూల చెట్లు విలపించడం గురించి, నిద్రలో నడుస్తున్న మనిషి నెత్తుటి మడుగును దాటలేడని చెప్పి అవి శపించడం గురించి%-% కవి అజంతా రాస్తాడు. అవును, నిజమే, నిద్రలో నడుస్తున్న మనిషి ప్రకృతిలోని సమస్త జీవజాలం మనుగడనూ నెత్తుటి మడుగు చేశాడు, తను సృష్టించిన ఆ మడుగును తను కూడా దాటలేని పరిస్థితిని తెచ్చుకుంటూనే ఉన్నాడు. ఒకప్పుడంతా అడవేనన్న సంగతి మరచిపోయి, నగరమే నిత్యమూ, సత్యమనే భ్రమలో పడిపోయాడు. చెట్లను కూల్చడం, వాటిని ఆశ్రయించుకున్న జీవజాలానికి నిలువనీడ లేకుండా చేయడమే అభివృద్ధి అని నిర్వచించుకుంటున్నాడు. తను కూడా భాగమైన ప్రకృతికి దూరమై ఒంటరివాడై పోతున్నాడు. అంతా తన ప్రయోజకత్వం, తానే భువికధినాథుడినని విర్రవీగుతున్నాడు. తను నెత్తిన మోసే తన పౌరాణిక, ఇతిహాస వారసత్వం నుంచి కూడా మనిషి పాఠాలు నేర్చుకోవడం లేదు. ఎగిరే పర్వతాల గురించి, మానవరూపం ధరించి మాట్లాడే నదుల గురించి, మాట్లాడే పక్షులు, జంతువుల గురించి అవి చెబుతాయి. అది, నువ్వు కూడా ప్రకృతిలో భాగమే సుమా అని గుర్తుచేయడంబీ ప్రకృతిలో ఏ జీవీ ఎక్కువా కాదు, తక్కువా కాదు, అన్నింటికీ జీవించే హక్కు ఉందని చెప్పడం! దవులకు, అక్కడి సమస్త పాణులకు రక్షణ కల్పించవలసిన అవసరం గురించి అర్థశాస్త్రం చెబుతుందిబీ అడవులూ, వాటిని ఆశ్రయించుకుని బతికే జీవులూ రాజ్యంలో భాగం కాని, స్వతంత్ర అస్తిత్వాలన్న సంగతిని ఆనాటి రాజుల వివేకం చెబుతుంది. ప్రాకృతికమైన పూర్తి అవగాహనతో పూర్వులు గీసిన ఈ లక్ష్మణ రేఖలన్నీ ఏమైపోయాయి? అడవిపై విచక్షణా రహితమైన రాజ్యపు రాబందు రెక్క పరచిందెవరు?! సమకాలీన శాస్త్రవిజ్ఞాన పాఠాలు కూడా మనిషి తలకెక్కడం లేదుబీ ఈ విశ్వమూ, భూమీ,అందులోని ప్రకృతీ తమవైన ప్రణాళికను, తమవైన కేలండర్‌ను అనుసరిస్తాయనీ, మనిషి ప్రణాళికలనూ, కేలండర్‌నూ అవి ఏ క్షణంలోనైనా కుప్పకూల్చగలవనే ఎరుక లేదు. వందల కోట్ల సంవత్సరాల భూమి చరిత్రలో ఎన్నో మంచుయుగాలు దొర్లాయి. భూకంపాలు, వరదలు, అగ్నిపర్వత విస్ఫోటాలు జీవి మనుగడను ఎన్నో మలుపులు తిప్పాయి. ఎంతో చరిత్రను తిరగరాశాయి. జీవపరిణామం ఎన్నో మార్పులు చెందింది. మానవ పరిణామంలో ఇప్పుడు చూస్తున్నదే తుది అంకం కాదు, మరిన్ని అంకాలకు అవకాశముందని జన్యుశాస్త్రజ్ఞులు హెచ్చరిక. మరి జంతువులు సహా ఇతర జీవజాలం సంగతేమిటి? మనిషిలోలానే వాటిలో కూడా ఏదైనా ఉత్పరివర్తన జరిగి అవి మనిషి స్థానాన్ని ఆక్రమిస్తే?! అది ప్రస్తుతానికి విపరీత ఊహలా అనిపించవచ్చు, కానీ ప్రకృతి గర్భంలో ఏ రహస్యాలు దాగున్నాయో ఎవరికి తెలుసు? కనుక మనిషి నేర్చుకోవలసింది వినమ్రత! ప్రకృతిపట్లా, అందులోని చరాచరాలన్నిటిపట్లా సమభావం, సమరసభావం!! పగబట్టి తిరగబడే ప్రకృతి ముందు తను పిపీలకమన్న ఆత్మజ్ఞానం!!



# కోడుమూరు తహసీల్దార్ కార్యాలయంలో అవినీతి పై ఏసీబీ విచారణ, విజిలెన్స్ విచారణ చేపట్టాలి.

## ప్రజా పరిరక్షణ సమితి డిమాండ్..



కర్నూలు : కర్నూలు జిల్లా కోడుమూరు తహసీల్దార్ కార్యాలయంలో పొలం ఆన్లైన్ చేయాలంటే లక్షా రూపాయలు లంచం తీసుకోని, చాకలి హైమావతి ని మాదగ్గర పనుకోవాలి అని విర్ ఓ లు లైంగిక వేధింపులు చేయడం, సభ్య సమాజం తలదించు కోవాలి అని, వెంటనే, జిల్లా ఎస్పీ , కేసులు నమోదు చేయాలి, జిల్లా కలెక్టర్ విధులనుంచి తొలగించి, సస్పెండ్ చేయాలనీ ప్రజా పరిరక్షణ సమితి అధ్యక్షులు బలరాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తహసీల్దార్ ప్రమేయం కూడా, లక్ష రూపాయలు తీసుకొనే విషయం లో భాగం ఉంటున్నది అని పూర్తిగా విచారణ చేపట్టి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలి అని ప్రజా పరిరక్షణ సమితి ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమం లో ప్రజా పరిరక్షణ సమితి నాయకులు డేవిడ్, పద్మా నంద యోగి, మురళి, సూర్య ప్రదీప్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రలో నిర్లక్ష్య వైఖరి



శేర్ లింగంపల్లి : శేర్ లింగంపల్లి మండలం హాఫీజ్ పేట్ గ్రామం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రలో నిర్లక్ష్య వైఖరి, అందుబాటులో లేని సిబ్బంది ఎమర్జెన్సీ సమయంలో కానరాని డాక్టర్లు పట్టించుకోని అధికారులు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఉదయం 9 గం" డ్యూటీకి రావల్సిన డాక్టర్లు 10, 11 అయిన కూడా రావడం లేదు.. 9 గం" నుండి 4 గంటల వరకు విధి నిర్వహణలో ఉండాల్సిన డాక్టర్లు ఎవ్వరూ అందుబాటులో ఉండడం లేదు.. డాక్టర్లు లేక హాస్పిటల్ మొత్తం ఖాళీ కుర్చీలతో దర్శనం ఇస్తున్నాయి... స్థానిక ప్రజలు ప్రథమ చికిత్స కోసం హాస్పటల్ వెళ్తే సమయానికి డాక్టర్లు లేక స్టాఫ్ నర్స్ అందుబాటులో లేక, ఫార్మాసిస్ట్ మరియు లాబరేటరీ టెక్నీషియన్ కూడా అందుబాటులో లేక నరకం అనుభవించాల్సి వస్తుంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ సమస్య కొన్ని రోజులుగా నెలలుగా జరుగుతూ ఉంది. డాక్టర్లు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు... ఈ సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరిస్తున్నము..!

## శ్రీ రామాలయం దివ్యమంగళ

# రథోత్సవానికి వేలాది గా తరలిరావాలి...

## - సమితి అధ్యక్షులు చిల్కూరు ప్రభాకర్.

కర్నూలు : : ఈ నెల 16న జరిగే శ్రీ రామాలయం దివ్యమంగళ రథోత్సవానికి వేలాది గా తరలిరావాలనీ సమితి అధ్యక్షులు చిల్కూరు ప్రభాకర్ కోరారు.కర్నూలు నగరంలో ప్రముఖమైన అతి ప్రాచీనమైన దేవాలయం పేట శ్రీ రామాలయం. ఇది సుమారు 200 సంవత్సరాల కు పూర్వమే ఉన్నదని" ప్రధాన అర్చకులు శ్రీ మాళిగి హనుమేశాచార్యులు తెలిపారు.10-05 -2025 వతేది గురువారం ఉ. 11: 00 లకు మెయిన్ బజార్, పేట శ్రీ రామాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ దేవాలయములో 1925 వ సంవత్సరము నుండి బ్రహ్మోత్సవాలు నిర్వహించబడుతున్నాయని అనేకమంది దాతల ద్వారా నిర్వహించబడే ఈ బ్రహ్మోత్సవాలు 100 సం.లు జరుగుతున్న సందర్భంగా శతాబ్ది బ్రహ్మోత్సవాలు 2025 వ సం.లో చైత్రమాసంలో ఏప్రిల్ 12న చైత్ర శుద్ధ పౌర్ణమి నుండి 18 వరకు బహుళ పంచమి వరకు 12 వ తేదీ హనుమజ్జయంతి సందర్భంగా శ్రీ పవమాన హోమము - హనుమద్వాహనము, 13 శ్రీ ధన్వంతరీ హోమము - గజవాహనము 14 వ తేది శ్రీ నరసింహ హోమము - శేష వాహనము,15 వ తేది శ్రీ సుదర్శన హోమము - గరుడవాహనము, 16 శ్రీ సీతారాముల కళ్యాణం మరియు సా. రథోత్సవము, 17 వ తేది శ్రీ గోపాలకృష్ణ హోమము - అశ్వవాహనము, 18 వ తేది శ్రీ మహాలక్ష్మీ హోమము - హంసవాహనము నిర్వహిస్తున్నామని ఈ శతాబ్ది బ్రహ్మోత్సవాల తో పాటు ఆలయ జీర్ణోద్ధరణ, నిర్వహణ వంటి విషయాల కోసం దాతలను ప్రత్యేకంగా అర్థిస్తున్నామనికోరారు. సమితి అధ్యక్షులు చిల్కూరు ప్రభాకర్ మాట్లాడుతూ . .కర్నూలు నగరం నుండి కోడుమూరుకు వెళ్లే దారిలో పాలకుర్తికి ఒక మైలు దూరంలో లక్ష్మీ రామచంద్రపురం అనే గ్రామం 7-3 -1908 వ తేదీన ప్లవంగ సంవత్సరం ఫాల్గుణ శుద్ధ పంచమి శనివారం గ్రామ ప్రతిష్ట జరిగిందని, నాటి జిల్లా కలెక్టర్ శ్రీ రామచంద్ర రావు ఆ గ్రామములో ఉన్న 8 వందల ఎకరముల భూమిలో కర్నూలు పేటలోని శ్రీ రామువారి దేవాలయానికి రథోత్సవం మొదలైన కైంకర్యముల నిర్వహణకు 150 ఎకరముల భూమిని పట్టా చేయించారు. ఆ భూమితో పాటు పండ్ల బజార్ లోని కొన్ని దుకాణాలు, మించిన్ బజార్ స్థలంలో నున్న రథశాల స్థలాన్ని కూడా రామాలయానికి ఏర్పాటు చేశారని తెలియజేశారు శ్రీ ఇంద్రగంటి శేషావధానులుజీవిత చరిత్ర అనే గ్రంథంలో కర్నూలు రామాలయానికి సంబంధించిన పలు అంశాలు ఉన్నాయని తెలియజేశారు. ఈ ఆలయపు శతాబ్ది బ్రహ్మోత్సవాలను ప్రచారం చేయటానికి ప్రతి నెల శుక్లనవమినాడు ఊంజల సేవ ,శ్రీ సీతారాముల వారి కళ్యాణం వంటి కార్యక్రమాల ద్వారా ప్రచారం చేశామని తెలిపారు. ఆలయ కార్యనిర్వహణాధికారి దినేష్ చౌదరి మాట్లాడుతూ దేవాదాయ ధర్మాదాయ శాఖ వైపు 7 రోజుల బ్రహ్మోత్సవాలకు ,వాహన సేవలకు, ప్రతి రోజు బ్రహ్మోత్సవ కార్యక్రమం ప్రత్యేక హోమములు, నుండి కళ్యాణోత్సవం రోజున అన్న ప్రసాద వితరణ, తదితరములు జరుగుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిల్కూరు నందకిషోర్, ఎస్ ప్రాణేష్,మాళిగి వ్యాస రాజ్, నాగోజి, విఠల్ రావు,మాళిగి భానుప్రకాష్, చంద్రకాంత్, నరహరి, నీలి నరసింహ,కమలాపురం సునీల్, సాయినాథ్ శర్మ,సతీష్,రంగస్వామి,మాధవస్వామి ,తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యలపై డీఈఓ కు ప్రాతినిధ్యం



కర్నూలు : స్థానిక మున్సిపల్ హై స్కూల్ నందు కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.శ్యాముల్ పాల్ గారిని కలిసి ఉపాధ్యాయ సమస్యలపై ఎస్టీయూ నాయకులు సి.నాగరాజు,జి.వీరచంద్ర యాదవ్,వి.రమేష్ నాయుడు, కె.రవి,ఎస్.భీమరాజు ఉపాధ్యాయ సమస్యలపై వినతి పత్రం సమర్పించారు... ..ఏ4 సందర్భంగా ఎస్టీయూ రాష్ట్ర సహాధ్యక్షులు సి. నాగరాజు,ఎస్టీయూ రాష్ట్ర పురపాలక కన్వీనర్ జి.వీరచంద్ర యాదవ్,జిల్లా ఉపాధ్యక్షుడు వి.రమేష్ నాయుడు ,పట్టణ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కె. రవి,ఎస్.భీమరాజు మాట్లాడుతూ 03-04-2025 న విడుదల చేసిన ఉపాధ్యాయ తాత్కాలిక సీనియార్టీ లిస్టు మరియు 05-04-2025 న విడుదల చేసిన రివైజ్డ్ సీనియారిటీ లిస్టు యందు అభ్యంతరాలు తెలుపుతూ,డిగ్రీ లో బి.కామ్ మరియు బయో టెక్నాలజీ వారిని సంబంధిత సబ్జెక్ట్ సీనియారిటీ లిస్టులో చేర్చాలని,సీనియారిటీ లిస్టులో తప్పులు లేకుండా చూడాలని మరియు పురపాలక పరిధిలో ఉన్నటువంటి అప్గ్రేడ్ అయిన ఉన్నత పాఠశాలలో పోస్టులు మంజూరుపై అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని అలాగే స్కూల్ కాంప్లెక్స్ లో పునర్వ్యవస్థీకరణ జాబితా విడుదలపై అభ్యంతరాలు తెలుపుతూ వివిధ మేనేజ్మెంట్ లోని పాఠశాలలను అదే మేనేజ్మెంట్ పాఠశాలలో ఉండేటట్లు మరియు తెలుగు పాఠశాలలను తెలుగు పాఠశాలల కాంప్లెక్స్ పరిధిలలో మరియు ఉర్దూ పాఠశాలలను ఉర్దూ కాంప్లెక్స్ పాఠశాల పరిధిలలో ఉండేలా ఆయా కాంప్లెక్స్ ల లో బదలాయింపు చేయాలని ప్రాతినిధ్యం చేయగా డీఈఓ ఎస్.శ్యాముల్ పాల్ గారు ఈ సమస్యలు పరిష్కరంకు సానుకూలంగా స్పందించారని తెలిపారు... ఈ లోక్య నాయక్,సుధాకర్, ఉరుకుందప్ప,కలీల్, రాముడు, రామయ్య,రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు....

# ఆదిజాంబవ సంయోజన కార్యక్రమంలో వేల్పులగోపాల్



కర్నూలు : శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠం నందు సమరసత సేవా ఫౌండేషన్ ఆది జాంబవ సంయోజన సమావేశంలో పీఠాధిపతులు మరియు కీర్తిశేషులు సదాలక్ష్మీ కుమారుడు తిలక్ వేల్పులగోపాల్ జాంబవ మాట్లాడుతూ జాంబవ సేన పేరుతో ఆది జాంబవ జయంతులు ప్రతి తెలుగు నూతన సంవత్సరం కాల మాన పట్టికను ఆది జాంబవంతుని యొక్క ముఖ చిత్రలను అందచేసి వారితో పూజ చేసే విధంగా వివరించమము ఉమ్మడి కర్నూలు కడప నెల్లూరు అనంతపురం జిల్లాల నుండి ఆది జాంబవ వారసులు పాల్గొని శ్రీ కక్కయ్య జీవిత చరిత్ర పుస్తక ఆవిష్కరణ చేశారు జాంబవ వారసులుగా మన మన ఆది పురుషులు మహనుభావులు వారి చరిత్రను తెలియజేస్తూ బస్తీ గ్రామాలలో అందరికీ తెలియజేసే విధంగా మనం మన వంతుగా కృషి చేయాలని అన్నా ఈ కార్యక్రమంలో సమరసత సేవా ఫౌండేషన్ తెలుగు నూతన సంవత్సరం కాల మాన పట్టికను శ్రీ బాబు జగ్జీవన్ రామ్ చిన్న పుస్త ఆవిష్కరణ కార్యక్రమం ఆవిష్కరణ రామలింగం కోటిరెడ్డి కర్నూలు జిల్లా రామకృష్ణ నాగేంద్ర ఈ కార్యక్రమంలో రామయ్య మురుగన్ ఓబులేస్ జానకిరాముడు మహేష్ రాజేష్ తిరుపాలు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ చేతి వాటం

## బియ్యం స్టాకు లేదని ఐదు కిలోల బియ్యం తగ్గిచ్చి వేసిన వైనం

తుగ్గలి :- గోడౌన్ లో బియ్యం నిలువలు తక్కుగా ఉన్నాయని, తక్కువ బియ్యం వచ్చాయంటూ ప్రతి కార్డుదారునికి ఐదు కిలోల బియ్యం తక్కువ వేస్తున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలపరిధిలోని ఆర్ యస్ పెండేకల్ గ్రామానికి చెందిన రేషన్ డీలర్ ప్రతి కార్డుదారునికి ఐదు కిలోల బియ్యం తక్కువ వేస్తున్నాడని ఆ గ్రామానికి చెందిన పలువురు రేషన్ కార్డుదారులు ఆరోపించారు. గురువారం వారు మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం రేషన్ డీలర్ భర్త వచ్చి ఇంటి దగ్గరే బియ్యం వేస్తున్నాము, వచ్చి బియ్యం వేయించుకుపోండని తెలిపాడని వారు తెలిపారు. ఇంటి ద్గరికి వెళ్తే ఐదు కిలోల బియ్యం తక్కువ వేస్తున్నాడు. ఎందుకు బియ్యం ఐదు కిలోలు తగ్గిచ్చి వేస్తున్నావని అడుగగా, పత్తికొండ సివిల్ సప్లై గోడౌన్ కే బియ్యం తక్కువగా వచ్చాయని, రేషన్ షాప్ లకు కూడా తక్కువ బియ్యం పంపారని, అందుకే ప్రతి కార్డుదారునికి ఐదు కిలోల బియ్యం తక్కువ వేస్తున్నామని రేషన్ డీలర్ భర్త అన్నాడని కార్డుదారులు తెలిపారు. రేషన్ డీలర్ భర్త నిర్లక్ష్యంగా, ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాడని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇష్టమైతే బియ్యం తీసుకోని పోండి, లేకుంటే లేదు, మీ ఇష్టం వచ్చిన వారికి చెప్పుకోండి అంటు ధబాయిస్తున్నాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు.



**వివరణ :-**

ఈ విషయాన్ని మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ వెంకటరాముడు కి అడుగగా రేషన్ కార్డు లో ఉన్న వారికి ఒక్కొక్కరికి ఐదు కోలోల బియ్యం ప్రభుత్వం సప్లై చేస్తుందని తెలిపారు. ఆర్ యస్ పెండేకల్ డీలర్ షాప్ కూడా పూర్తి స్థాయిలో బియ్యం పంపించడం జరిగిందని ఆయన తెలిపిన. ఈ విషయం పై గ్రామంలో విచారణ చేసి, నివేదిక ను ఉన్నతాధికారులకు పంపుతామని, వారి ఆదేశాల మేరకు డీలర్ పై తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## జాతీయ సర్వే దినోత్సవం

# వేడుకలు ఆదోనిలో ఘనంగా నిర్వహణ

## ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ .:-






ఆదోని, : జాతీయ సర్వే దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ శ్రీ మౌర్య భరద్వాజ్ ముఖ్య అతిథిగా హాజరై, సర్వే శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల సేవలను ప్రశంసించారు. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ.."సర్వే శాఖ ఉద్యోగులు చేపడుతున్న సేవలు అమూల్యమైనవి. వారి కృషితో భూసర్వే విధానాలు మరియు భూసాంకేతిక రంగాలు నూతన దిశగా అభివృద్ధి చెందుతున్నాయి" అని తెలిపారు. అనంతరం జాతీయ సర్వే దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి సర్వేయర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శివ రాముడు, ఉప తహశీల్దార్లు గుండాల నాయక్, పెద్దయ్య, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్స్ శ్రీ వేణు సూర్య, మండల సర్వేయర్ శ్రీ ఈశ్వర, గ్రామ సర్వేయర్లు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పూలే అంబేద్కర్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేద్దాము.




కర్నూలు : పూలే అంబేద్కర్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళలకు మహిళా ఐక్య వేదిక పిలుపునివ్వటం జరిగింది. ఈ రోజు కర్నూలు జిల్లా బి.క్యాంపు నందలి యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక ప్రధాన కార్యాలయంలో మహిళా ఐక్య వేదిక ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం నిర్వహించటం జరిగినది. ఈ సమావేశానికి మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజన ప్రజల ఆరాధ్యదైవాలు మహాత్మా జ్యోతిభాపూలే, డాక్టరు బాబాసాహెబ్ అంబేద్కర్ గార్ల జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మహిళా ఐక్య వేదిక అన్ని మండల కార్యాలయాలల్లో పూలే అంబేద్కర్ మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని వారు తెలిపారు.

## హోమియోపతి విధానం అనేది

# శరీర సహజ రోగ నిరోధక శక్తిని ఉత్తేజేస్తుంది.



కర్నూలు : : ప్రపంచ హోమియోపతి దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రముఖ హోమియోపతి వైద్యులు డాక్టర్ భాస్కర్ రెడ్డిని జిల్లా న్యాయ సేవాధికారిక సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి బి లీలా వెంకట శేషాద్రి,శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ రిటైర్డ్ జిల్లా జడ్జి వెంకట హరినాథ్,లయన్స్ మాజీ అడిషనల్ డిస్టిక్ క్యాబినెట్ సెక్రటరీ ,నైస్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, గంగాధర్ రెడ్డిలు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా హోమియోపతి వైద్యులు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ హోమియో వ్యవస్థాపకుడు అయిన డాక్టర్ సమ్యుఏల్ హనీమన్ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రపంచ హోమియోపతి దినోత్సవాన్ని నిర్వహిస్తామని హోమియోపతి విధానం అనేది శరీర సహజ రోగ నిరోధక శక్తిని ఉత్తేజంపజేసే విధంగా పనిచేస్తుందన్నారు.

## నంద్యాల మెడికల్ కళాశాల శానిటేషన్ కార్మికులు

# సెక్యూరిటీ గార్డ్స్ ల సమస్యలు పరిష్కరించాలి,



నంద్యాల : నంద్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న శానిటేషన్ సెక్యూరిటీ గార్డ్స్ సమస్యలు పరిష్కరించాలి వారికి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సిఐటియు ఆధ్వర్యంలో నంద్యాల మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీ శ్రీదేవి మేడం గారికి శానిటేషన్ సెక్యూరిటీ కార్మికులతో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి %జ%.బాల వెంకట్ ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకులు ఎన్ చెన్నయ్య నువ్వ మాట్లాడుతూ మెడికల్ కళాశాలలో పరిశుద్ధ కార్మికులుగా 19 మంది మాత్రమే పని చేస్తున్నారని దాదాపు ఒక్కొక్క బ్లాక్ కు 10 రూములు ఉన్నాయి బాత్రూంలో లెట్రిన్ లో శుభ్రం చేయటానికి చాలా ఇబ్బంది పడుతున్నారని కాబట్టి వెంటనే కార్మికుల సంఖ్యను పెంచాలని అలాగే సెక్యూరిటీ గాడ్స్ సంబంధించి ఎం ఓ యు ప్రకారం వేతనం ఇవ్వాలని కార్మికులకు ఈఎస్ఐ పీఎఫ్ స్లిప్పులు ఏ నెల ఆ నెల ఇవ్వాలని కార్మికులపై అక్రమ తొలగింపులు అక్రమ వేధింపులు వారించాలని కార్మికులకు సక్రమంగా బ్లౌజులు ఫినాయిల్ సబ్బులు కొరకలు కొబ్బరి నూనె లాంటివి ఇవ్వాలని శానిటేషన్ సెక్యూరిటీ గార్డ్స్ సంబంధించి యూనిఫామ్ షూస్ రెండు జతలు ఇవ్వాలని అలాగే వేతనాలు నెల నెల వచ్చేలా చూడాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో శానిటేషన్ కార్మికులకు జ్యోతి అంజలి శిరీష ఉమాదేవి లక్ష్మీదేవి అమ్మమ్మ అన్న నమస్తే అన్నమ్మ లతోపాటు శానిటేషన్ కార్మికులు సెక్యూరిటీ గార్డ్స్ పాల్గొన్నారు.

# ఆటో టైర్ పేలి ఇద్దరికీ గాయాలు





ఆలూరు : ఆలూరు పట్టణంలోని జియో ఆఫీస్ సమీపాన రోడ్డుపైన ఆలూరు మండలం మరకట్టు గ్రామం నుండి బళ్లారికి వెళుతున్నటువంటి ఆటో టైర్ పేలి అదుపుతప్పి కింద పడింది .ఇద్దరికీ తీవ్ర గాయాలు కాగా ఆటో దెబ్బతింది. పరుశురాం(25), సావిత్రమ్మ(47) గాయపడ్డారు. గాయపడిన వారిని స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

# అడ్మిషన్లు ప్రారంభం . ప్రిన్సిపల్ రమాదేవి



ఆలూరు : ఆలూరు పట్టణంలో గత కొద్ది రోజుల క్రితం పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు ఫలితాల కోసం ఎదురు చూడకుండా ఆలూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రవేశాలు పొందవచ్చునని ఆలూరు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రమాదేవి తెలిపారు . కాలేజీలో బుధవారం రోజున ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు అందజేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటికే సెకండ్ ఇయర్ క్లాసులు మొదలయ్యాయ న్నారు. పదో తరగతి పరీక్ష రాసిన విద్యార్థులు కూడా ఫలితాల కోసం ఎదురు చూడకుండా నేరుగా ఆలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వచ్చి తమకు నచ్చిన గ్రూపులో అనగా జనరల్ గ్రూప్స్ - ఎంపీసీ, బైపిసి, సి ఈసి, హెచ్ఈసి, మరియు ఒకేషనల్ గ్రూప్స్ ఈటి,ఈఈటి, ఏ %డ%టి, ఓఏ, వంటి గ్రూపులలో అడ్మిషన్ పొందవచ్చునని తెలిపారు.ఇంటర్ ఫస్టియర్ కొత్తగా అడ్మిషన్ తీసుకున్న వారికి కూడా అతి తొందరలో క్లాసులు ప్రారంభిస్తామనీ తెలిపారు.

# శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డినిమర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు మాల మహానాడు నాయకులు.



ఆత్మకూరు : నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణంలోని స్థానిక పాత బస్టాండ్ ఆవరణంలోనిడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగామన ప్రియతమ నాయకుడు పేదల పాలిట పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అలుపెరుగని నాయకుడు వేల్పనూరు గ్రామం తన స్వగ్రామంలో శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిని పుష్పగుచ్చాలతో మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు మాల మహానాడు నాయకులు కలిసి. ఏప్రిల్ 14న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి. జరగబోయే కార్యక్రమంలో మన ప్రియతమ నాయకుడు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిని ముఖ్యఅతిథిగా ఆహ్వానించుట. ఈకార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమిటీ సభ్యులు. ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు చిలుక రాబిన్ సన్ మాదిగ. మాల మహానాడు డివిజన్ అధ్యక్షులు మురహరి మల్లయ్య. ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి భాష పోగుల దరగయ్య మాదిగ. కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి బుజ్జి మాదిగ. మాల మహానాడు నాయకుడు వార్త విలేఖరి ఎస్ రవి. ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి భాష పోగుల చిన్న వెంకటరమణ. మాదిగ. మండల కో కన్వీనర్ బి బాలరాజు మాదిగ. మాల మహానాడు నాయకుడు లాయర్ చింతలయ్య. మాల మహానాడు నాగేంద్ర. పాల్గొన్నారు.

# మన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కర్నూలు ఉమ్మడి ప్రజాప్రతినిధులు.



: ఆత్మకూరు ఏప్రిల్ 10. మంగళగిరి జిల్లా తాడేపల్లి సీఎం నివాసంలో మన ప్రియతమ నాయకుడు బడుగు బలహీన వర్గ ఆశాజ్యోతి పేదల పాలిట పెన్నిధి. అలుపెరుగని నాయకుడు మన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని.కర్నూలు నంద్యాల ఉమ్మడి ప్రజా ప్రతినిధు లుమ ర్యాద పూర్వకంగా పుష్పగుచ్చాలతో కలిసిన నంద్యాల జిల్లా. పాణ్యం నియోజకవర్గం వైఎస్ఆర్ పార్టీ మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి. శ్రీశైలం నియోజకవర్గం మన ప్రియతమ నాయకుడు పేదలపాలిట పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతివైయస్సార్ పార్టీమాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి. ఆత్మకూరు వైయస్సార్ పార్టీ మండల అధ్యక్షులురాజమోహన్ రెడ్డి .మరియు వైయస్సార్ పార్టీపట్టణ అధ్యక్షులుఎస్. సయ్యద్ మీర్. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లాతదితర నియోజకవర్గ వైయస్సార్ నాయకులు వైయస్సార్ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశ్వ భారతి హాస్పిటల్ లో మానసిక

# ఆరోగ్య విభాగాన్ని తనిఖీ చేసిన న్యాయమూర్తి



కర్నూలు :: జాతీయ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి , మరియు ఎల్ ఎస్ యు ఎం కమిటీ సభ్యులైన వెంకట హరినాథ్, శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ మరియు శివరాం, డిప్యూటీ చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్, రాయపాటి శ్రీనివాసులు, పారా లీగల్ వాలంటీర్ లు కలసి గురువారం నాడు పెంచికలపాడు నందుగల విశ్వభారతి జనరల్ ఆసుపత్రిలోని మానసిక వికలాంగుల విభాగాన్ని తనిఖీ చేయడం జరిగింది. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలతో మానసిక వికలాంగుల సంక్షేమం కొరకు, వారికి న్యాయ సహాయం అందించడం కోసం ఎల్ ఎస్ యు ఎంకమిటీని ఏర్పాటు జరిగిందని తెలియజేశారు. అనంతరం వార్డు నందు గల మానసిక వికలాంగులను కలిసి వారితో మాట్లాడారు న్యాయపరమైన హక్కుల గురించి వారికి తెలియజేశారు. వికలాంగుల ఆరోగ్య మరియు సంరక్షణ గురించి అలాగే వారికి అందుతున్న ఆహార, వైద్య సదుపాయాల గురించి అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విశ్వ భారతి హాస్పిటల్ ప్రిన్సిపల్ మునీరుద్దీన్ అహ్మద్ డాక్టర్ మహేంద్ర కుమార్, డాక్టర్ శివ శంకర్ రెడ్డి సైక్రియాటిస్ట్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్ఐసి కార్యాలయంలో

# నూతన ఆర్థిక సంవత్సరానికి లక్ష్మీ పూజ

ఫోటో: లక్ష్మి పూజా కార్యక్రమంలో కొత్త వ్యాపార చెక్కులను పూజకు అందిస్తున్న దృశ్యం

ఫోటో: పూజా కార్యక్రమం అనంతరం ఏజెంట్ కార్యాలయ సిబ్బంది



కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు : ఏప్రిల్ 10 ఎల్ఐసి ప్రాంతీయ కార్యాలయంలో 2025 26 నూతన ఆర్థిక సంవత్సరానికి గాను గణపతి,లక్ష్మీ పూజ నిర్వహించారు. గురువారం కార్యాలయంలో బ్రాంచ్ మేనేజర్ పుల్లి నాయక్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి మహేష్ కుమార్, సీనియర్ బిజినెస్ అడ్వైజర్ పాటీల్ తిమ్మారెడ్డి కార్యాలయ సిబ్బందితో పట్టణానికి చెందిన పూజారి రఘునాథ స్వామి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచామృతాభిషేకం. వినాయక అష్టోత్తరం. లక్ష్మీ అష్టోత్తరం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ పుల్లి నాయక్, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ నూతన ఆర్థిక సంవత్సరంలో ఎల్ఐసి ఏజెంట్లు. డెవలప్మెంట్ ఆఫీసర్లు నూతన వ్యాపారాన్ని నూతన వ్యాపారాన్ని బాగా చూసి కడప డివిజన్లో మొదటి స్థానంలో నిలిచాలని పిలుపునిచ్చారు.

## అధైర్య పడకండి అండగా ఉంటాం మాజీ మంత్రి పల్లె

### సవేరా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి కార్యకర్తలను పరామర్శించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



పుట్టపర్తి : అనంతపురం సవేరా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి కార్యకర్తల కుటుంబాలను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించారు. నియోజకవర్గంలోని ఆమడగూరు మండలం ఆకులోల్లపల్లి గ్రామానికి చెందిన ముత్తిరెడ్డి ఆయన కుమారుడు విశ్వనాథరెడ్డి తోపాటు అయన కుటుంబ సభ్యులు ఆస్తి విషయంలో ఇతరులు దాడి చేయడంతో వారు తీవ్రంగా గాయపడ్డారు. వారినీ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి గురువారం సవేరా ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. అదే విధంగా బుక్కపట్నం మండల కేంద్రానికి చెందిన ఎస్సీ నరసింహులు కిడ్నీ సమస్యతో బాధపడుతుండటంతో ఆతన్ని పరామర్శించారు .అతనికి మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని వైద్యులకు సూచించారు .అన్ని విధాలుగా అండగా ఉంటామని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. మాజీ మంత్రితో పాటు ఆమడగూరు, బుక్కపట్నం టిడిపి నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు రూ.40 లక్షలు పరికరాలు సమకూర్చనున్న కియా

-కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ స్కీం కింద కుదిరిన ఎంవోయూ

-ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కృతజ్ఞతలు తెలిపిన ప్రిన్సిపాల్



ఎంవోయు పత్రాలను మార్చుకొంటున్న పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కె.అశ్రఫ్ అలీ, కియా కంపెనీ ప్రతినిధి

అనంతపురం : రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక చొరవతో మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలోగల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు పెనుగొండ అయ్యవారిపల్లివద్ద గల కియా ఇండియా ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ స్కీం కింద 40 లక్షల రూపాయలు విలువగల ప్రయోగశాల పరికరాలు, యంత్రాలను సమకూర్చనుంది. గురువారం కంపెనీలో జరిగిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె. ఆశ్రఫ్ అలీ కియా ఇండియా కంపెనీ ప్రతినిధులతో కంపెనీ ఉన్నత సలహాదారుడు యోన్గిల్ మా, సి.ఎస్.ఆర్ అధికార ప్రతినిధులు జి.రవిశంకర్రెడ్డి, పి. వీరేంద్ర సమక్షంలో ఎంవోయూ కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కె. ఆశ్రఫ్ అలీ, ట్రిపుల్ ఇఇఇ విభాగాధిపతి వై.సురేష్బాబు, జనరల్ సెక్షన్ శాఖాధిపతి వి. నరసింహారెడ్డి తదితరులు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక చొరవతో పాలిటెక్నిక్ కళాశాలకు విలువైన ప్రయోగశాల పరికరాలు, యంత్రాలు సమకూరనున్నాయని మంత్రితోపాటు కియా ఇండియా కంపెనీకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## వైయస్సార్ పార్టీ జిల్లా అధ్యక్షులు.. ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి చొరువతో..

హత్యకు గురైన ఫీల్డ్ అసిస్టెంట్ బండారు ఈరన్న కుటుంబానికి 5 లక్షల చెక్కు.

త్వరలోనే వారి కుటుంబానికి అందజేత.




ఆలూరు : తాడేపల్లిలోని వైస్సార్సీపీ పార్టీ కేంద్ర కార్యాలయలో వైస్సార్సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డి ఇటీవల ఆలూరు మండలం అరికేర గ్రామంలో హత్య కు గురైన ఫీల్డ్ అసిస్టెంట్ కురువ బండారి ఈరన్న కుటుంబనికి వైస్సార్సీపీ పార్టీ తరుపున 5 లక్షల చెక్కు ను, జిల్లా అధ్యక్షులు ఎస్ వి మోహన్ రెడ్డి మరియు ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి కి అందించారు. త్వరలోనే ఆ చెక్కు ను వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు మరియు ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి కురువ ఈరన్న కుటుంబనికి ఆ చెక్కును అందిస్తామని తెలిపారు. హత్యకు గురైన ఫీల్డ్ అసిస్టెంట్ బండారు ఈరన్న కుటుంబానికి 5 లక్షల రూపాయలు చెక్కును మంజూరు కావడంలో ప్రత్యేక చొరవ తీసుకున్న ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షికి , కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎస్వి మోహన్ రెడ్డికి, పలువురు జిల్లా కమిటీ నాయకులకు, స్థానిక నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబం . ఈ కార్యక్రమంలో ఆలూరు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల కన్వీనర్లు, ఎంపీపీలు, జడ్పిటిసిలు , మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.


## భర్త వేధింపులు తాళలేక భార్య బలవన్మరణం..!!

విషపు ఆకు తిని పోలీసులకు సమాచారం ఇచ్చి రుయా లో చికిత్స పొందుతూ మృత్యువాత..!!

ఎస్సై నరేష్ కేసు నమోదు చేసి నిందితుడు సురేష్ జైలుకు తరలింపు.

కే వి బి పురం : భర్త వేధింపులు (అనుమానం) భరించలేక భార్య విషపు ఆకులు తిని పోలీసులకు సమాచారం ఇచ్చి తిరుపతిలోని ప్రభుత్వ రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై నరేష్ తెలిపారు. వివరాల్లోకెళ్తే ఎస్సై నరేష్ ఇచ్చిన సమాచారం మేరకు కే వి బి పురం మండలంలోని సదాశివపురం హరిజనవాడ కు చెందిన టి శ్రీమతి ( 36) శ్రీ సిటీలో పనిచేసుకుంటున్నది. భర్త వి సురేష్ భార్య మీద అనుమానంతో వేధింపులకు గురి చేయడంతో భరించలేక శ్రీమతి ఈనెల 6వ తేదీ విషపు ఆకు తిని స్థానిక కేవలం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన నేపథ్యంలో కేసు నమోదు చేసి శ్రీమతి ని తిరుపతిలోని ప్రభుత్వ రుయా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు చికిత్స పొందుతూ 8వ తేదీ శ్రీమతి మృతి చెందినట్లు ఎస్సై నరేష్ తెలిపారు. భార్యను వేధింపులు గురిచేసిన భర్త పరారీలో ఉన్న నేపథ్యంలో 9వ తేదీ రాగిగుంట బస్ స్టాప్ వద్ద ఉన్న సురేష్ను అరెస్టు చేసినట్లు ఎస్సై నరేష్ తెలిపారు. కేసు నమోదు చేసి జైలు తరలించినట్లు తెలిపారు

## టిడిపి నేత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎం.ఎల్.ఎ ఆదిమూలం



కే వి బి పురం తెలుగుదేశం పార్టీ నేత మునస్వామి దిగువ పుత్తూరు లో పది రోజుల క్రితం మృతి చెందడంతో గురువారం ఎంఎల్ఏ కోనేటి ఆదిమూలం పార్టీ నేతలతో కలిసి మునస్వామి చిత్రపటానికి ఘన నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు పార్టీ అన్ని విధాల కుటుంబ సభ్యులను ఆదుకుంటుందని భరోసా కల్పించారు. దిగువ పుత్తూరు మాజీ సర్పంచ్ ఆర్ముగం సోదరుడు మునస్వామి మృతి పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే ఆదిమూలం తెలిపారు. ఎమ్మెల్యే ఆదిమూలం వెంట మాజీ సర్పంచి ఆర్ముగం మాజీ జెడ్పిటిసి శ్రీహరి యాదవ్ మాజీ ఎంపీపీ సుబ్రహ్మణ్యం తిరుపతి పార్లమెంటు యువత అధికార ప్రతినిధి సురేష్ రెడ్డి నియోజకవర్గ టిడిపి దళిత నేత ప్రొఫెసర్ రమేష్ ప్రొఫెషనల్ వింగ్ సత్యవేడు నియోజకవర్గ అధ్యక్షులు కంద స్వామి ప్రొఫెషనల్ వింగ్ కే వి బి పురం మండల అధ్యక్షులు నీరువాయి ప్రవీణ్ కుమార్. పార్టీ దళిత నేత అయ్యప్ప ఎంటెక్. రాయపాడు సర్పంచి బాలాజీ నాగరాజు రెడ్డి మాజీ సర్పంచి వెంకటేష్ తదితరులు ఉన్నారు

# సరైన న్యాయం!



పుష్కరకాలం క్రితం ఒక మునిమాపు వేళ హైదరాబాద్ నగరంలో 18 మంది అమాయకుల ప్రాణాలు తీసిన బాంబు పేలుళ్ల ఉదంతాల్లో దోషులుగా తేలిన ఆరుగురు నిందితులకూ జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) ప్రత్యేక న్యాయస్థానం విధించిన మరణశిక్షను ధ్రువీకరిస్తూ తెలంగాణ హైకోర్టు మంగళవారం వెలువరించిన తీర్పు బాధిత కుటుంబాలకు మాత్రమే కాదు, ఉగ్రవాద ఘటనలను వ్యతిరేకించే వారందరికీ ఊరటనిస్తుంది. నగరంలోని దిల్‌సుఖ్‌నగర్‌లో రెండుచోట్ల జరిగిన ఈ పేలుళ్లలో మరో 131 మంది గాయాల పాలయ్యారు. వారిలో చాలామంది ఈనాటికీ ఆ గాయాలు కలిగించిన శారీరక, మానసిక క్లేశాల నుంచి కోలుకోలేకపోతున్నారు. మరణశిక్ష పడిన వారిలో రియాజ్ భత్కల్ అనే ఉగ్రవాది ఇప్పటికీ పాకిస్తాన్‌లో తలదాచుకున్నాడు. ఈ పేలుళ్లకు పథకం పన్నడంతోపాటు అందుకు కావల్సిన నిధుల సమీకరణ, పేలుడు పదార్థాలు, మనుషుల్ని సమకూర్చుకోవటం వగైరాలకు సూత్రధారి రియాజే. ఏవో కొన్ని ఉగ్రవాద ఘటనల ద్వారా దేశంలో అల్లకల్లోలం సృష్టించవచ్చని, దేశాన్ని బలహీనపరచవచ్చని ఈ బాపతు ఉగ్రవాదులు కలలుగంటారు. ఉగ్రవాదం మామూలు ఉన్మాదం కాదు. అది ఎప్పుడు ఎక్కడ తన విషపుకోరలు చాస్తుందో... ఎవరిని కాటేస్తుందో అంచనా వేయటం కూడా అసాధ్యం. పాకిస్తాన్‌లోని ఉగ్రవాద సంస్థలు అక్కడి సైన్యం, దాని గూఢచార విభాగం ఐఎస్ఐ సహకారంతో శిక్షణ శిబిరాలు నిర్వహించటం, యువకులను తప్పుడు మార్గానికి మళ్లించటం, సాధారణ ప్రజానీకానికి హాని కలిగించగల చర్యలకు ప్రేరేపించటం దశాబ్దాలుగా సాగుతోంది. ఆ సంస్థల ప్రేరణతో సొంతంగా ఉగ్రవాద సంస్థలను నెలకొల్పి భయోత్పాతాన్ని సృష్టించటం భత్కల్ లాంటివారికి లాభసాటి వ్యాపారంగా కూడా మారిందని దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల ఉదంతంపై చేసిన దర్యాప్తులో వెల్లడైంది. మంగళూరు సమీప ప్రాంతాల్లో రియాజ్ భత్కల్ భారీయెత్తున రియల్ ఎస్టేట్ వెంచర్లు నిర్వహించాడని, జిహాద్ పేరుతో దేశంలోనూ, వెలుపలా లక్షలాది రూపాయలు వసూలు చేసి సొంత ఖాతాలకు మళ్లించుకున్నాడని కూడా బయటపడింది. తమను తాము మత సంరక్షకులుగా చిత్రించుకోవటం, జిహాద్ చేస్తున్నామని మభ్యపెట్టడం భత్కల్ లాంటివారికి రివాజు. వీరి వలలోపడి అనేకమంది యువకుల జీవితాలు నాశనమయ్యాయి. జనసమ్మర్దంగల ప్రాంతాల్లో బాంబులుంచి సాధారణ పౌరుల ప్రాణాలకు హాని కలిగించే ఇలాంటి వారికి కఠినమైన శిక్ష విధించటం సమాజ శ్రేయస్సు కోసం తప్పనిసరి. ఈ పన్నెండేళ్ల కాలంలోనూ వీరు తమ చర్యలకు పశ్చాత్తాపం ప్రకటించటంగానీ, ఇకపై సత్ప్రవర్తనతో మెలుగుతామని గానీ ఎక్కడా చెప్పలేదు. వీరిలో పరివర్తనకూ లేదా సంస్కరణకూ అవకాశమే లేదని నిర్ధారణ కొచ్చినట్టు ఉన్నత న్యాయస్థానం చెప్పిందంటే ఈ నేరగాళ్లు ఎంత కరుడు గట్టిపోయారో అర్థమవుతుంది. ఉగ్రవాదులు మతం పేరు చెప్పుకోవచ్చుగానీ ఏ మతమూ ఉగ్రవాదాన్ని ప్రోత్సహించదు. ఉగ్రవాదానికి అసలు మతం ఉండదు. ఇలాంటి నేరగాళ్ల చర్యల వల్ల మాత్రమే మతం సురక్షితంగా మనుగడ సాగించగలదని అందులోని వారెవరూ విశ్వసించరు కూడా! కానీ అమాయకులను నమ్మించటానికి వీరు మతాన్ని సాధనంగా వాడుకుంటారు. వారిని మభ్యపెట్టడం కోసం ఆధ్యాత్మి కతను ప్రబోధిస్తారు. క్రమేపీ తమ దురాలోచనను వారి మెదళ్లలోకి ఎక్కిస్తారు. అప్పటికల్లా ఆ యువకులు వీరి చేతుల్లో కీలుబొమ్మలుగా మారుతారు. ఇలాంటివారికి చివరకు మిగిలేదేమిటో, వారి మానసిక, శారీరక స్థితిగతులు ఎలా దిగజారతాయో తెలియటానికి జాతీయ న్యాయ విశ్వ విద్యాలయ విద్యార్థులు కొందరు వారితో మాట్లాడి రూపొందించిన నివేదికే సాక్ష్యం. భిన్న వర్గాల ప్రజల మధ్య చిచ్చురేపి దేశాన్ని విచ్ఛిన్నం చేయటానికీ, సమాజాన్ని భయభ్రాంతపరచటానికీ వీరు పాల్పడిన చర్యల వల్ల ఎక్కడెక్కడి నుంచో పొట్టకూటి కోసం ఈ మహానగరాని కొచ్చిన సాధారణ ప్రజానీకం బలయ్యారు. అందులో అన్ని మతాలవారూ ఉన్నారు. ఇంకా అమ్మ కడుపులోనే ఉన్న శిశువు మొదలుకొని స్త్రీలు, పిల్లలు కూడా వీరి మతిమాలిన చేష్టలకు బలైపోయారు. అనేకమంది జీవితాలు అనిశ్చితిలో పడ్డాయి. మనుషులైవుండి తోటి మనుషుల పట్ల ఇంత క్రూరంగా, ఇంత దారుణంగా వ్యవహరించటం ఊహకందనిది. ఇలాంటి ఉదంతాల్లో ఆచూకీ దొరక్కుండా సులభంగా తప్పించుకోవచ్చని, నేర నిరూపణ అసాధ్యమని నేరగాళ్లు భావిస్తుంటారు. కానీ సాంకేతికత బాగా పెరిగిన ఈ కాలంలో అదేమంత కష్టం కాదని పకడ్బందీ దర్యాప్తు ద్వారా ఎన్ఐఏ నిరూపించింది. అయితే ఇలాంటి కేసుల్లో ఇమిడివుండే సంక్లిష్టతల వల్ల కావొచ్చు... మన న్యాయస్థానాలకు ఉండే పెండింగ్ కేసుల భారం వల్ల కావొచ్చు విచారణకు సుదీర్ఘ సమయం పడుతోంది. ఈ ఉదంతం చోటుచేసుకున్ననాటినుంచీ చూస్తే ఇప్పటికి పన్నేండేళ్ల సమయం పట్టింది. త్వరితగతిన విచారించి శిక్షించే వ్యవస్థ ఉంటే అలాంటి బాటలో పోయేవారికి అదొక హెచ్చరికగా పనికొస్తుంది. ఈ తరహా భయోత్పాత చర్యలకు ఒక నిరోధంగా ఉపయోగపడుతుంది. అయితే ఈ ఉదంతంలో అయిన వారిని కోల్పోయినవారికీ, ప్రాణాలతో బయటపడి భారంగా బతుకీడుస్తున్నవారికీ ఇప్పటికీ ప్రభుత్వ సాయం అందలేదంటే మనసు చివుక్కుమంటుంది. కాళ్లూ చేతులూ కోల్పోయి, చూపు, వినికిడి దెబ్బతిని, కనీసం మందులు కొనే శక్తిలేక అనేకులు కష్టాలు పడుతుండటం కలచివేస్తుంది. ఈ విషయంలో ప్రభుత్వం మానవతా దృక్పథంతో వ్యవహరించాలి.

# గవర్నర్లు ఈసారైనా గ్రహిస్తారా?

ఎన్నికైన ప్రభుత్వాలను బేఖాతరు చేస్తూ తరచు ఇబ్బందులు సృష్టించే గవర్నర్లకిది శరాఘాతం. శాసనసభ ఆమోదించిన పది బిల్లులపై ఆమోదముద్ర వేయకుండా, రాష్ట్రపతి పరిశీలనకు పంపకుండా దీర్ఘకాలం పెండింగ్‌లో పెట్టిన తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి తీరును తప్పుబట్టడమేకాక ఆ బిల్లులన్నీ ఆమోదించినట్టుగా భావిస్తూ సర్వోన్నత న్యాయస్థానం మంగళవారం వెలువరించిన తీర్పు అసాధారణమైనది. రాజ్యాంగంలోని 142వ అధికరణ కింద తనకు దఖలు పడిన విశేషాధి కారాలను వినియోగించుకుని సుప్రీంకోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. తాము ఎన్నికైన ప్రభుత్వాల కన్నా అధికులమని భావించటం, వివాదాస్పద వ్యాఖ్యలు చేసి ప్రభుత్వాలను ఇరకాటంలో పెట్టడం చాన్నాళ్లుగా కొందరు గవర్నర్లలో కనిపిస్తున్న ధోరణి. తనముందుకొచ్చే ఈ మాదిరి కేసులపై విచారిస్తున్నప్పుడూ లేదా తీర్పు వెలువరించినప్పుడూ ఈ ప్రవర్తన సరికాదని సుప్రీంకోర్టు చెబుతూనే వచ్చింది. వేరే రాష్ట్రాలకు సంబంధించి తీర్పు వచ్చినప్పుడైనా తమ అధికారాలేమిటో, పరిమితు లేమిటో తెలుసుకుని మెలగటం, ప్రవర్తనను సవరించుకోవటం విజ్ఞత అనిపించుకుంటుంది. కానీ అదెక్కడా కనబడటం లేదు. అలాగని గవర్నర్లంతా ఈమాదిరిగానే ఉంటున్నారని అనుకోనవసరం లేదు. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ఒకే పార్టీ అధికారంలో వున్నచోట ఎలాంటి సమస్యలూ కన బడవు. వ్యక్తులుగా హుందాతనాన్ని ప్రదర్శించే గవర్నర్లు విపక్ష ప్రభుత్వాల ఏలుబడిలోని రాష్ట్రాల్లో సాఫీగా పనిచేసుకుపోతున్నారు. ఎటొచ్చీ కొందరు గవర్నర్లు మాత్రం వింత పోకడలు పోతున్నారు. తమిళనాడు శాసనసభ ఆమోదించి గవర్నర్ రవి వద్ద పెండింగ్‌లో వున్న పది బిల్లుల్లో జనవరి 2020 నాటిది కూడా ఉందంటే ఆశ్చర్యం కలుగుతుంది. అంతేకాదు... ఈ బిల్లుల్లో చాలాభాగం ఒకసారి అసెంబ్లీలో ఆమోదం పొంది గవర్నర్ తిరస్కారానికి గురై రెండోసారి అసెంబ్లీ ఆమోదం పొంది వచ్చినవి. రాజ్యాంగ నిబంధన ప్రకారం ఒక బిల్లు తన సంతకం కోసం వచ్చినప్పుడు గవర్నర్ దాన్ని ఆమోదించటమో, తిరస్కరించటమో, రాష్ట్రపతి పరిశీలనకు పంపడమో చేయాలి. అంతేతప్ప నెలల తరబడి తొక్కిపెట్టి వుంచ కూడదు. ఈ సంగతిని రెండేళ్లనాడు పంజాబ్ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై తీర్పు వెలువరిస్తూ సుప్రీంకోర్టు తెలియజేసింది. అక్కడి గవర్నర్ ఏకంగా 12 బిల్లుల్ని దీర్ఘకాలం పెండింగ్‌లో ఉంచారు. తన ఆమోదముద్ర కోసం వచ్చిన బిల్లుపై 'సాధ్యమైనంత త్వరగా' గవర్నర్ నిర్ణయం తీసుకోవాలని, పునఃపరిశీలన అవసరమని భావిస్తే ఆ సంగతి తెలియజేయాలని అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల ధర్మాసనం స్పష్టం చేసింది. రాజ్యాంగంలోని 200వ అధికరణ సైతం ఈ సంగతే చెబుతోంది. బిల్లు సక్రమంగా లేదని, స్పష్టత కొరవడిందని లేదా రాజ్యాంగ నిబంధనలను అతిక్రమిస్తోందని గవర్నర్ భావిస్తే దాన్ని తిప్పిపంపొచ్చు. గవర్నర్ ఇచ్చిన సలహాను అంగీకరించి బిల్లుకు సవరణలు చేయటమా లేక య్యథాతథంగా దాన్నే మరోసారి ఆమోదించి పంపటమా అనేది శాసనసభ ఇష్టమని ఆ అధికరణ తేటతెల్లం చేస్తోంది. రెండోసారి వచ్చిన బిల్లును గవర్నర్ ఆమోదించి తీరాలని లేదా రాష్ట్రపతి పరిశీలనకు పంపాలని చెబుతోంది. నిబంధనలుఇంత స్పష్టంగా ఉన్నప్పుడు రవి ఇష్టానుసారం ప్రవర్తించటం అనుచితం. పంజాబ్ కేసులో ఇచ్చిన తీర్పును గవర్నర్లు బేఖాతరు చేస్తున్నారని గమనించటం వల్లే... ఆమోదం కోరుతూ తమ వద్దకొచ్చిన బిల్లు విషయంలో గవర్నర్లు ఎలా మెలగాలో తాజా తీర్పులో సుప్రీంకోర్టు ధర్మాసనం నిర్దేశించాల్సి వచ్చింది. రాష్ట్రపతి పరిశీలనకు పంపదల్చుకున్న బిల్లుల్ని గరిష్ఠంగా మూడు నెలలు మించి తమవద్ద ఉంచుకోరాదని, పునఃపరిశీలనకొచ్చిన బిల్లునైతే వెంటనే ఆమోదించాలని లేదా గరిష్ఠంగా నెల రోజుల్లోపల సమ్మతి తెలపాలని ధర్మాసనం తెలిపింది. తొలిసారి వచ్చిన బిల్లుకూ, రెండోసారి పంపిన బిల్లుకూ వ్యత్యాసం ఉన్నపక్షంలో మాత్రమే ఇందుకు మినహాయింపు

## శ్రీసుందరసిద్ధివినాయక ఆలయంలో కన్నులపండుగ కుంభాభిషేక వేడుకలు

కుంభాభిషేకంలో పాల్గొని స్వామివారికి పూజలు చేసిన ఎమ్మెల్యే



సత్యవేడు ఏప్రిల్ 10: పట్టణంలోని ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాల ప్రాంగణంలో వెలసిన శ్రీసుందర సిద్ధివినాయక ఆలయంలో గురువారం కన్నుల పండుగ కుంభాభిషేక వేడుకలు జరిగింది.శ్రీసుందర సిద్ది వినాయక ఆలయం నిర్మించి 14 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంతో పాటు కొత్తగా గోపురం, స్వామివారికి వెండి కవచం,కలస నిర్మాణం వంటి పనులను ప్రస్తుతం పూర్తిచేశారు ఈ క్రమంలో ఆలయ నిర్వాహకులు కుంభాభిషేక మహొూత్సవాలను నిర్వహించడం జరిగింది.ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కుంభాభిషేక మహొూత్సవాల్లో పాల్గొన్నారు.ఎమ్మెల్యే ఆదిమూలం చేతుల మీదుగా రుత్వికులు కుంభాభిషేక ప్రక్రియను ప్రారంభించారు.ఎమ్మెల్యే ఆదిమూలం, ఆసుపత్రి కమిటీ సభ్యులు,దాతలకు నిర్వాహకులు సాలువ కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించి రిత్వికులు ఆశీర్వదించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ సభ్యులు హేమభూషణం,దనేష్ కుమార్,శోభ తదితరుల పర్యవేక్షణలో ఘమ్ గణపతియే నమః అంటూ వందలాదిమంది భక్తుల నామస్మరణాల,మంగళ వాయిద్యాలు మారుమోగుతుండగా రుత్వికులు గణేష్ శర్మ, సుధాకర్ శర్మ,బాలసుబ్రమణ్యం శర్మ,నవీన్ కుమార్ శర్మ బృందం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హొమగుండంలో పూజలు జరిపిన 24 కళాశ జలాలతో ఆలయ శిఖర గోపురాలకు పూజలు నిర్వహించి కుంభాభిషేకం జరిపారు. అంతకు మునుపు కుంభాభిషేక వేడుకలను పురస్కరించుకుని గురువారం ఉదయం గణపతి పూజ,కలస ఆవాహనం,సిద్ది బుద్ధి సమేత పూజలు, నక్షత్రాల పూజ,నవగ్రహ పూజ నిర్వహించారు. అనంతరం మూలవిరాట్ సిద్ధివినాయకస్వామి వారిని వివిధ పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు జరిపారు. కాగా దాతలు తేజస్విని,ఉషారాణి,శ్రీనాథ్ ఆచారి,యమున,చెంచుబాబు తదితరులు ఆర్థిక సహకారం దాదాపు ఆరున్నర లక్షల రూపాయల వ్యయంతో సిద్ధివినాయక ఆలయంలో శిఖరగోపురం, స్వామి వారికి వెండి కవచం,కలశాన్ని నూతనంగా నిర్మించారు.కుంభాభిషేకం వేడుకల్లో అసంఖ్యాక భక్తులు పాల్గొని సిద్ధి వినాయక స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోనే నాయుడు మెస్ అధినేత సంతోష్ కుమార్ ఉభయ దాతగా వ్యవహరించి భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కుంభాభిషేక వేడుకల్లో ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాల వైద్యాధికారి సురేష్,టిడిపి మాజీ మండల అధ్యక్షుడు పరమశివం, శివానందం,శశిమోహన్ నాయుడు,ఎంపిటిసి బాల సుందరం రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,వెంకటేష్ ఆచారి పాల్గొన్నారు.

# పోలీసు పిల్లలకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం

జిల్లా ఎస్పీ పి.జగదీష్

ఘనంగా... పోలీస్ రక్షక్ ప్రీ - ప్రైమరీ స్కూల్ మూడవ వార్షికోత్సవం వేడుకలు



అనంతపురం : అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలోపోలీసు పిల్లలకు మెరుగైన సౌకర్యాలతో పాటు నాణ్యమైన విద్య అందించడమే జిల్లా పోలీసుశాఖ లక్ష్యమని జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ వెల్లడించారు. స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఈరోజు పోలీస్ రక్షక్ ప్రీ - ప్రైమరీ స్కూల్ మూడవ వార్షికోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ జగదీష్ పాల్గొని ప్రసంగించారు. పిల్లల అభివృద్ధిలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. ప్రయివేట్ పాఠశాలల కంటే మెరుగ్గా ఇక్కడ పాఠశాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. విద్యతో పాటు సైకర్యాలు కూడా మెరుగ్గానే ఉన్నాయన్నారు. ఆర్డీటీ వారి సహకారంతో స్పానిష్ లాంగ్వేజ్ కూడా అదనంగా పిల్లలకు నేర్పిస్తున్నామన్నారు. చిన్న వయస్సులో అయితే మంచిగా నేర్చుకుని మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకునే వీలుంటుందన్నారు. చదువులతో పాటు పిల్లలకు ఆటలు ముఖ్యమన్నారు. బాల్యం నుండే చదువుతో పాటు క్రీడలు, ఆటలకు అలవాటు పడేలా ఇటు ఉపాధ్యాయులు... అటు తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ స్కూలు పిల్లలకు వితరణగా వంద సెట్లు ప్రకారం డిజిటల్ స్లేట్స్, క్రేయన్స్ , పెన్సిల్స్ , పెన్స్ , నోట్క బుక్స్ ఈసందర్భంగా అందజేసిన డిస్కవరీ అనంతపురం సంస్థ నిర్వాహకులు అనిల్ ను జిల్లా ఎస్పీ జగదీష్ అభినందించారు. డిజిటల్ స్లేట్స్ వల్ల పిల్లలకు ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని ఎస్పీ వివరించారు. అంతేకాకుండా... జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లలో హెల్మెట్ బ్యాంకు ఏర్పాటుకు డిస్కవరీ అనంతపురం సంస్థ నిర్వాహకులు అనిల్ ముందుకు రావడం ముదావహమన్నారు. ప్రతీ పోలీసు స్టేషన్లో 15 హెల్మెట్లు ప్రకారం అందుబాటులో ఉంచడం... పోలీసు స్టేషన్ నుండీ బయట విధులకు వెళ్లే సమయంలో సదరు హెల్మెట్ బ్యాంకులోని హెల్మెట్లను ధరించి తిరిగి చేరుకున్నాక పోలీసు స్టేషన్లో ఉంచే విధంగా చర్యలు తీసుకున్నారు. జిల్లా పోలీసుశాఖకు వితరణగా సేవలు అందిస్తున్న డిస్కవరీ అనంతపురం సంస్థ నిర్వాహకులు అనిల్ ను... పోలీస్ రక్షక్ ప్రీ - ప్రైమరీ స్కూల్ స్పానిష్ టీచర్ మరియు స్కూలు సిబ్బందిని అభినందించడమే కాకుండా ఎస్పీ గారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు డి.వి.రమణమూర్తి, ఇలియాజ్ బాషా (ఏ.ఆర్ )... డీఎస్పీలు వెంకటేశు లు, రవిబాబు, శ్రీనివాస్, నీలకంఠేశ్వరరెడ్డి (ఏ.ఆర్) , సి.ఐ లు ధరణీకిశోర్, క్రాంతికుమార్, డిస్కవరి అనంతపురం సంస్థ నిర్వాహకులు అనిల్, దేవానంద్, ఆర్ ఐ లు పవన్ కుమార్ , మధు, రాముడు, జిలాలా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, లక్ష్మినారాయణ, పిల్లల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొని పిల్లలను ఆశీర్వదించారు.

## ఘనంగా పక్షోత్సవాలు నిర్వహించిన సీడీపీఓ సునీత



చక్రాయిపేట : ఏప్రిల్ 10 గర్భధారణ మొదలు బిడ్డకు 2సంవత్సరాల వయస్సు వరకు గల1000రోజుల పాటు తల్లికి బిడ్డకు తీసుకునే సంరక్షణ బిడ్డ ఆరోగ్యానికి బిడ్డభవిష్యత్తుకు పునాది సీడీపీఓ. వి .సునీత మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ,భారత ప్రభుత్వం ఆదేశాలమేరకు దేశ వ్యాప్తంగా7 వ పోషకాహార పక్షోత్సవాల నిర్వహణ లో భాగంగా ఈరోజున చక్రాయపేట-2 అంగన్వాడి కేంద్రం నందు సీడీపీఓ %ఒ% సునీత గారి ఆధ్వర్యం లో పోషకాహార పక్షోత్సవాలను నిర్వ హించటం జరిగినది సీడీపీవో గారు మాట్లాడుతూ మహిళ గ ర్భం ధరించినప్పటి నుండి ప్రసవమై బిడ్డ కు 2సంవత్సరాల వయస్సు వరకు గల 1000 రోజులు పిల్లల జీవితం లో అత్యంత ముఖ్యమైన సమయం అని పిల్లల భవిష్యత్తుకు ఆరోగ్యానికి పునాది వేస్తుందనివరకు తెలియ చేసారు ఎందుకంటే ఈ 1000 రోజులలో బిడ్డ యొక్క మెదడు 80%అభివృద్ధి చెందుతుందని పిల్లల రోగనిరోధక శక్తి,ఎదుగుదల బిడ్డ యొక్క సమగ్రాభి వృద్ధి ఈ రోజులలోనే రూపు దిద్దుకుంటుందని కావున తల్లులు తాము తీసుకుంటున్న ఆహారం పట్ల అలాగే పిల్లల పోషణ పట్ల జాగ్రత్త వహించాలని అలాగే ఆరోగ్యకరమైన అలవాట్లు,మంచి వాతావరణం ఉండేటట్టు ఇంటిలోని కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసుకొని తల్లికి బిడ్డకు సహకరించాలని చెప్పారు 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే పెళ్లి చేసుకోవాలని,గర్భం ధరించిన తర్వాత ఇనుము ఎక్కువగా ఉన్న పాలకూర ,గోంగూర వంటి ఆకుకూరలను అలాగే మాంస కృతులు ఎక్కువగా ఉన్న పప్పు దినుసులను,గుడ్డు,మాంసం ,పాలు తీసుకోవాలని అలాగే గర్భధారణ సమయం లో ఐరన్ ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్స్ ఖచ్చితంగా180 రోజుల పాటు తీసుకున్నట్లయితే తల్లి రక్త హీనతకు గురికాకుండా అలానే పుట్ట బోయే బిడ్డకూడా తక్కువ బరువు మరియు రక్తహీనతతో పుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలనీ తల్లులకు తెలియ చేసారు ముఖ్యంగా బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు,6 నెలల వరకు కేవలం తల్లిపాలు 6 నెలల నిండిన తర్వాత అనుబంధ ఆహారం ఇవ్వాలని చెప్పారు అలాగే వయస్సుకు తగ్గ బరువు లేని పిల్లలు,ఎత్తుకు తగ్గ బరువు లేని పిల్లలు,వయస్సుకు తగ్గ ఎత్తు లేని పిల్లల పట్ల కూడా సరదా వహించి డాక్టర్ గారిచే వైద్య పరీక్షలు చేయించి లోప పోషణ నుండి విముక్తి కల్పించటానికి కూడా తల్లులు,అంగన్వాడి కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు తల్లులకు సహకరించాలని చెప్పారు అంతే కాకుండా కేంద్ర ప్రభుత్వం వారిచేరూపొందించబడిన పోషణ ట్రాకర్ ఆప్ నందు లబ్ధిదారు లే స్వయంగా నమోదు చేసుకునే అవకాశం ను మొబైల్ నెంబర్ కు వచ్చే ద్వారా చేసుకోవచ్చని తెలిపారు అలాగే లబ్ధి దారులు తమ మరియు తమ పిల్లల యొక్క పోషణ మరియు ఆరోగ్య స్థితిని కూడా స్వయంగా తేలుకునే వీలును కల్పించారని దీనిని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని చెప్పారు చిన్న పిల్లలో ఊబకాయం అనేది ప్రస్తుత సమాజం లో ఒక పెద్ద సమస్యగా ఉత్పన్నం కాబోతుందని కాబట్టి తల్లులు పిల్లల ఆహార విషయం లో జాగ్రత్తలు తీసుకొని ఎక్కువగా చక్కర మరియు నూనె కలిగిన బయట తయారు చేసిన పదార్థాలను అందుబాటులో పిల్లలకు లేకుండా చూడాలని అలాగే పిల్లలకు శారీరక శ్రమ ఉండేటట్టు చూడాలని చెప్పారు ఈ కార్యక్రమం లో ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగ సు భాషినిఅంగన్వాడీ కార్యకర్తలు ప్రశాంతి,ముంతాజ్, నాగేశ్వ రీ రామ లక్ష్మమ్మ , తల్లులు పాల్గొన్నారు

## పిడుగు పాటుతో మరణించిన జీవాల రైతుకి ముంటిమడుగు కేశవరెడ్డి ఆర్థిక సహాయం ...



గార్లదిన్నె : అనంతపురం జిల్లా గార్లదిన్నే మండలం పెనకచర్ల గ్రామంలో ఈ సాయంత్రం పిడుగు పాడి మాల చిదంబరయ్య కి చెందిన 13 జీవలు మృతి చెందడంతో విషయం తెలుసుకున్న లిశింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యుడు ముంటిమడుగు కేశవరెడ్డి తక్షణ ఆర్థిక సహాయం ?10000 చేశారు కేశవరెడ్డి మాట్లాడుతూ ఇలా ప్రకృతి వైపరీత్యాల వల్ల ముగా జివలు మృతి చెందడం బాధాకరం అని తెలిపారు అధైర్యపడకండ అండగవుంటామని భరోసా కల్పించారు .ఈ కార్యక్రమం లో పెనకాచెర్ల గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు

## రాష్ట్ర ఎక్సైజ్, గనులు జియాలజీ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అనంతపురం జిల్లా పర్యటనకు విచ్చేశారు.



అనంతపురం : ఏప్రిల్ 10 అనంతపురం నగరంలోని ఆర్.అండ్.బి అతిథి గృహంలో మంత్రి కొల్లు రవీంద్ర ని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, మడకశిర ఎమ్మెల్యే మరియు టిటిడి సభ్యులు ఎంఎస్.రాజు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. తదనంతరం జిల్లా విషయాలపై చర్చించడం జరిగింది.

## రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే డిల్లీ పార్టీలతో రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదు - మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి.



పరకాల : ఏప్రిల్ 10 డిల్లీ పార్టీలతో రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదని, రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని పరకాల మాజీ శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఈ నెల హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభ సందర్భంగా గురువారం ఆత్మకూరు మండలం అగ్రంపాడ్ గ్రామంలోని జి.ఆర్.ఎస్ గార్డెన్స్ లో ఆత్మకూరు, దామెర మండలాల బిఆర్ఎస్ కార్యకర్తలతో ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రజతోత్సవ మహాసభ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.అనంతరం మాట్లాడుతూ 25 ఏళ్ల రజతోత్సవ గులాబీ పండుగకు లక్షలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ నెల 27న ప్రతి గ్రామంలో ఒక పండుగలా జండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించి సభకు తరలిరావాలని తెలిపారు. పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త ఒక సైనిడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం కష్టపడే వారికి పార్టీ అండగా ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతి కార్యకర్తపైన ఉందని రానున్న రోజుల్లో జరిగే స్థానిక సంస్థ




ఎన్నికల్లో సత్తా చాటాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీలో పదవులు అనుభవించి పార్టీకి మోసం చేసి పార్టీ మారిన వారిని ఎట్టిపరిస్థితుల్లో తీసుకునేది లేదు. ఇప్పుడున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యువతను రాజకీయాల్లో ప్రోత్సహించాలి. అధికార పార్టీ నాయకులకు, పోలీసుల అక్రమ కేసులకు భయపడేది లేదన్నారు. భారత దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసి పారదర్శకంగా ప్రజలకు అందచేసిన ఘనత కేసీఆర్ ది. కేసీఆర్ చావు నోట్లో తలపెట్టి తెలంగాణ తెస్తే నేడు కాంగ్రెస్ నాయకులు అనుభవిస్తున్న పదవులు కేసీఆర్ వల్ల వచ్చినవి కాదా కేసీఆర్, కేటీఆర్ సహకారంతో దేశానికే తలమానికంగా నేడు నిలిచిన కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమను స్థాపించుకున్నాం. నేడు అందులో పనిచేస్తున్న పేద కార్మికులను తొలగించి కాంగ్రెస్ కార్యకర్తలకు పెడుతున్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం వల్ల రాష్ట్ర ప్రజలు, రైతులు తీవ్ర స్థాయిలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బిఆర్ఎస్ రజతోత్సవ సభతో కాంగ్రెస్ పతనం ఖాయం. ఆ సభ పేరు వింటేనే ఇతర పార్టీలకు వణుకు పుడుతున్నది. అందుకే అధికారంలో ఉన్న కాంగ్రెస్ మీటింగ్ జరగనివ్వద్దని కుట్రలు చేస్తున్నది. ఎవరెన్ని కుట్రలు చేసిన సభ నిర్వహణను ఆపలేరు. తెలంగాణ దళం, తెలంగాణ గళం, తెలంగాణ బలం, బలగం బిఆర్ఎస్ పార్టీ ఒక్కటే. అందుకే రజతోత్సవ సభకు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూరు, దామెర మండలాల మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ మండల, గ్రామ నాయకులు,కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర. జి.ఏ.డి (పొలిటికల్) రెవెన్యూ (ఎక్సైజ్) శాఖల ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ ముఖేష్ కుమార్ మీనా కి ఘన స్వాగతం.



అనంతపురం : ఏప్రిల్ 10 అనంతపురం పర్యటనలో భాగంగా గురువారం నాడు జిల్లాకు విచ్చేసిన జి.ఏ.డి (పొలిటికల్) రెవెన్యూ (ఎక్సైజ్) శాఖల ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీ ముఖేష్ కుమార్ మీనా కి అనంతపురంలోని సప్తగిరి సర్కిల్ లో ఉన్న అలెగ్జాండర్ హొటల్లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంలను అందించిన ఏపీ.ఎస్.బి సి లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు డిస్టర్లరీస్, బ్రేవరీస్ కమిషనర్ నిశాంత్ కుమార్ రాష్ట్ర ఎన్ఫోర్స్మెంట్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ తదితరులు.

# సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట భోజనం చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి





పరకాల : ఏప్రిల్ 10 : పేద, ధనిక అనే తేడా లేకుండా ఉండాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకొచ్చిందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. పరకాల మండలం పోచారం గ్రామంలో కోడెపాక సంపత్ - రాణి లబ్ధిదారుని ఇంట్లో అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే రేవూరి భోజనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో రేషన్ దుకాణాల ద్వారా దొడ్డు బియ్యం పంపిణీ చేస్తుండగా వాటిని చాలామంది లబ్ధిదారులు తినేందుకు విముఖత చూపుతూ ఇతరులకు విక్రయించేవారని, తినేందుకు సన్నబియ్యం మార్కెట్‌లో కొనుక్కుని తిరేవారన్నారు. ప్రభుత్వంపై భారం పడుతున్నా పేద సామాన్య ప్రజలు కడుపునిండా తినేందుకు సన్నబియ్యం పంపిణీ చేస్తోందన్నారు. రాష్ట్రంలోని ప్రజలు సన్నబియ్యం తీసుకుని సంతోషంగా ఉన్నారని ప్రభుత్వాన్ని అభినందిస్తున్నారన్నారు. సన్న బియ్యం పథకం ద్వారా ప్రతి పేద కుటుంబం నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, పేద బడుగు బలహీన వర్గాలకు ఆర్థిక భారాన్ని తగ్గించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా పోషక ఆహారాన్ని సమృద్ధిగా అందుకునేలా పథకం రూపొందించబడిందన్నారు. సన్న బియ్యం పంపిణీ వ్యవస్థలో ఇలాంటి అక్రమలను సహించేది లేదన్నారు. అనంతరం పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటి వరకు కళ్యాణ్ లక్ష్మీ పథకం ద్వారా 1719 మందికి 17 కోట్ల 20 లక్షల 99వేల 404 రూపాయలు, సీఎంఆర్ఎఫ్ ద్వారా 1463 మందికి 4కోట్ల 64 లక్షల16వేల 500 రూ విలువగల చెక్కులను పంపిణీ చేశారు. ఇప్పటివరకు 3268 మందికి 23 కోట్ల 57 లక్షల 29 వేల 404 రూపాయల ను పంపిణీ చేసామని అన్నారు. పేద



ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం నిలుస్తుంది అని, కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ పథకం పేదింటి ఆడబిడ్డల పెళ్ళికి వరంగా మారిందన్నారు. పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకంతో రాష్ట్రంలోని ఎంతోమంది నిరుపేద కుటుంబాలకు ఆడపిల్లల పెళ్లి భారం తగ్గిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వా నిర్లక్ష్యం వైఖరి వల్ల కళ్యాణ లక్ష్మి చెక్కులు ఆలస్యం అయ్యాయని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సకాలంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందేలా కృషి చేస్తామని తెలిపారు. పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని, ఇది ప్రజల ప్రభుత్వం అని అన్నారు.పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉచిత బస్ సౌకర్యం,200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్ సిలిండర్, ఏకకాలంలో రైతు రుణమాఫీ, పేద ప్రజలకు ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా, సన్న వడ్లకు రూ 500 బోనస్, ఇందిరమ్మ ఇల్లు, ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని అంచలంచలుగా అమలు చేస్తున్నామని తెలిపారు

## మోడీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

బిజెపి పార్టీ అభియాన్ ప్రముఖ్ చల్లగుండ ప్రభాకర్ రెడ్డి.



హనుమకొండ : హనుమకొండ జిల్లా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వరంగల్ జిల్లా శాఖ నిర్వహించిన పార్టీ అభియాన్ కార్యక్రమాలకు 56 డివిజన్ కు ముఖ్యఅతిథిగా డివిజన్ అభియాన్ ప్రముఖ్ చల్లగుండ ప్రభాకర్ రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ గుర్రాల చంద్రమౌళి, 56 డివిజన్ అధ్యక్షుడు మందోటి మహేందర్ పటేల్, డివిజన్ కన్వీనర్ వేల్పుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కో కన్వీనర్స్ కోటగిరి నరేందర్, బొద్దు రెడ్డి సురేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జరిగిన మూడు అంశాలపైన కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగినది. సంస్థ గతంగా బీజేపీ అభివృద్ధి, భారత రాజకీయాల్లో బిజెపి తీసుకొచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ వికసిద్భారత్ లక్ష్యంగా నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రానున్న రోజుల్లో తెలంగాణలో అధికారం చేపట్టాలని లక్ష్యంతో పనిచేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఇట్టి కార్యక్రమంలో కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి తక్కలపల్లి అమృత రావు, కిసాన్ మోర్చా కార్యదర్శి కటకం రాజేష్, బూతు అధ్యక్షులు ముల్కనూర్ చంద్రమౌళి , కేసిరెడ్డి రామచంద్రారెడ్డి, గుగులోతూ హుస్సేన్ నాయక్, కటకం రాజేష్, చెరుకుపల్లి యోగేశ్వర్, గోపగాని సతీష్ , తంగాలపల్లి రామ్ చందర్, పేరాల కుమారస్వామి, కొత్తపల్లి చందు, వెంకట్రాజం మరియు గడ్డం రాజు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు తప్పని సరిగా పోషకవిలువలు గల ఆహారం తీసుకోవాలి - యంపీడీఓ పెద్ది ఆంజనేయులు



పరకాల : ఇంటింటా పోషణ సంబరాలు కార్యక్రమంలో బాగంగా పోచారం గ్రామంలోని అంగన్వాడీ సెంటర్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో యంపీడీఓ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కుటుంబంలో మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబంలో అందరూ ఆరోగ్యంగా ఉంటారు కాబట్టి మహిళలు రక్త హీనత కలుగకుండా పోషకవిలువలు గల ఆహారం తీసుకోవాలని అవగాహన కల్పించారు ముఖ్యంగా మహిళలు ఎక్కువగా రక్తహీనత కలిసి ఉంటున్నట్లు సర్వేలు చెబుతున్నాయి అందువలన ఆకు కూరలు పాలు గుడ్లు పప్పు దినుసులు తీసుకోవాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో సూపర్వైజర్ రాణి అంగన్వాడీ టీచర్లు భాగ్యలక్ష్మి మంజుల శాంత, తల్లులు పాల్గొన్నారు

## అభివృద్ధి పనులపై విజిలెన్స్ విచారణ



పులివెందుల : గత వైకాపా ప్రభుత్వ హయాంలో పులివెందులలో చేపట్టిన అభివృద్ధి పనులపై ఎన్డీయే ప్రభుత్వం విజిలెన్స్ విచార ణకు ఆదేశించింది. దీంతో గురువారం విజిలెన్స్ అధికారులు బృందాలుగా ఏర్పడి పులివెందుల పట్టణంలోని నాక్ బిల్డింగ్, సిమెంట్ రోడ్లు, వాటర్ ట్యాంకుల నిర్మాణ పనులను పరిశీలించారు. పులివెందుల నియోజకవర్గం లోని దాదాపు 350 అభివృద్ధి పనులను నాలుగు బృందాల చే విచారణ చేపట్టినట్లు సమాచారం. పాడా నిధులు దుర్వినియోగం అయ్యాయని ఫిర్యాదు మేరకు ఎన్డీఏ ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించిన విషయం విధితమే

## జాతీయ స్థాయిలో "కమ్మూరు"కు గుర్తింపు

-జిల్లా వైద్యాధికారిణి చేత జాతీయ స్థాయి సర్టిఫికెట్ అందుకున్న సిహెచ్ఓ జయ



కూడేరు : కూడేరు మండల పరిధిలోని కమ్మూరులోని హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ కు జాతీయస్థాయిలో గుర్తింపు దక్కింది. గత ఏడాది జులై 16న జాతీయ స్థాయి అధికారులు , మండల వైద్యాధికారులు లక్ష్మీనారాయణ ,సౌమ్య రెడ్డిలు హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ ను తనిఖీ చేశారు. సెంటర్ ద్వారా అందుతున్న వైద్య సేవలపై గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు జాతీయ స్థాయి అధికారులు గుర్తించారు. గురువారం జిల్లా వైద్యాధికారిని భ్రమరాంబ దేవి చేతుల మీదుగా సిహెచ్ఓ జయ జాతీయ స్థాయి సర్టిఫికెట్ అందుకున్నారు. జాతీయ స్థాయిలో గుర్తింపు రావడానికి కారణమైన సిహెచ్ఓ జయ , ఏఎన్ఎం మాధవి, ఆశా వర్కర్లు చంద్రకళ ,మీనాక్షి , ఆదెమ్మ , శ్రీదేవి లను డాక్టర్ సౌమ్య రెడ్డి ఇతర సిబ్బంది అభినందించారు

## పోషక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం ఐసిడిఎస్ సూపర్వైజర్ హేమలత



పరకాల : హనుమకొండ జిల్లా నడికుడ మండలం నర్సక్కపల్లి గ్రామంలో అంగన్వాడి సెంటర్లో నిర్వహించిన కార్యక్రమంలో పోషణ పక్షాల్లో భాగంగా నర్సక్కపల్లె గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలలో పోషణ పక్ష కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టికాహారం లభిస్తుందని అర్హులైన ప్రతి గర్భిణి బాలింత ఆరు సంవత్సరాల లోపు పిల్లలందరూ అంగన్వాడీ కేంద్రానికి విచ్చేసి పౌష్టికాహారం తీసుకొని రక్తహీనత లేని వారిలా ఆరోగ్యంగా జీవించాలని చిరుధాన్యాల ప్రాముఖ్యతను వివరించారు. అదేవిధంగా హ్యాండ్ వాష్ చేతులను శుభ్రం చేసుకోవాలని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సరిత, కోడెపాక సుప్రియ, రజిని, కుమారి, లక్ష్మి, ఆయాలు రాధ, వనజ, ముత్యాలు, రమ ఆశ కార్యకర్త మహిళలు పాల్గొన్నారు.

## మన ఊరు మన బాధ్యత అంటున్న కల్లూరు గ్రామ ప్రజలు

అధికారుల నిర్లక్ష్యం వల్లే కనుమరుగవుతున్న ఆర్టీసీ బస్టాండ్ ...


నీలం సంజీవరెడ్డి సర్కిల్ సాక్షిగా నిలువెత్తు నిర్లక్ష్యం.....






గార్లదిన్నె : గార్లదిన్నె మండల పరిధిలోని కల్లూరు గ్రామంలో నిత్యం ప్రజారవణకు ఉపయోగపడవలసినటువంటి ఆర్టీసీ బస్టాండ్ షల్టర్ కొందరు స్వార్ధపరులు అవసరాల కోసం టీ స్టాల్ గా మారి అందులోనే టిఫిన్ సెంటర్ అంటూ భోజన హొటల్ అంటూ ఆర్టీసీ బోర్డు కూడా కనపడకుండా పెద్ద అక్షరాలతో వారి సొంత వ్యాపార నిమిత్తం ఆర్టీసీ బస్టాండ్ ను వినియోగించుకోవడం చాలా బాధాకరం. ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణమని పెద్ద పెద్ద అక్షరాలతో బస్సు షెల్టర్ పై రాసి ఉన్నప్పటికీ దానిని టీ స్టాల్కు బాడుగకు ఇచ్చింది 10%ఇ%10 కొలతల వారీగా ఇవ్వగా వీరు స్వార్థం కోసం బస్టాండ్ మొత్తం ఆక్రమించుకున్నారు . దీనిపై గతంలో పలు పత్రికలలో మీడియా కథనాలు వెలువడినప్పటికీ ఆర్టీసీ ఉన్నత అధికారులలో ఎటువంటి చలనం లేకపోవడం ఆర్టీసీ యాజమాన్యం నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తోంది. కొందరు ప్రజాప్రతినిధులు మరియు పత్రిక విలేకరులు ఆర్టీసీ డిపో మేనేజర్ ను ఈ విషయంపై సంప్రదించగా ఆయన నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చినట్టు పలువురు ప్రజాప్రతినిధులు తెలియజేస్తున్నారు. గ్రామంలో ప్రతినిత్యం కళాశాలకు వెళ్లే విద్యార్థులు వయోవృద్ధులు మరియు ప్రయాణికులు బస్ షెల్టర్ లేక సంజీవరెడ్డి సర్కిల్లో నిల్చుని అనేక ఇబ్బందులు పాలవుతున్నారు. పలుమార్లు చిన్నచిన్న ప్రమాదాలు జరిగిన దాఖలాలు కూడా లేకపోలేదు. ప్రజల కోసం ఉపయోగపడవలసిన బస్సు షెల్టర్ ను వారి ఆర్థిక ప్రయోజనాల కోసం వినియోగించుకుంటూ ప్రయాణికులను ఎండ కడుతున్నారని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చినటువంటి ఆర్టీసీ అధికారుల వైఖరి పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకొని ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణాన్ని ప్రజా ప్రయోజనాల కోసం వినియోగించే విధంగా బస్సు షెల్టర్ను ఏర్పాటు చేసి ప్రజలకు అందివ్వాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.






**జగ్గాల రవి.**

మన ఊరు మన బాధ్యత కల్లూరు బస్టాండ్ ప్రయాణికుల ప్రయోజనాలకు ఉపయోగపడేటట్టు తీర్చిదిద్దాలి ఆక్రమానికి గురైన బస్టాండును మా ఊరు కోసం ఇచ్చేంతవరకు మేము ధర్నాలు చేసే కూడా సిద్ధంగా ఉన్నాం.

**సింహ మాధవ**

ప్రయాణికుల ప్రయోజనాలు కోరాల్సిన ఆర్టీసీ యాజమాన్యం నిర్లక్ష్యంగా ఉండడం చాలా బాధాకరం మా ఊరు ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు వర్షం వచ్చినా ఎక్కడ నిలవడానికి కూడా లేదు మన ఊరి కోసం మేమంతా పోరాడడానికి సిద్ధంగా ఉన్నాం



# జాక్.. సిద్ధు, వైష్ణవిల యాక్షన్ కామెడీ ఫిల్మ్ ఎలా ఉంది?

'బొమ్మరిల్లు' భాస్కర్ దర్శకత్వంలో రూపొందిన యాక్షన్ కామెడీ ఫిల్మ్ 'జాక్'. వేసవి కానుకగా ఈ రోజు ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ మూవీ ఎలా ఉంది? ఎలాంటి వినోదాన్ని పంచింది.




చిత్రం: జాక్‌బీ నటీనటులు: సిద్ధు జొన్నలగడ్డ, వైష్ణవి చైతన్య, ప్రకాశ్‌రాజ్, నరేశ్, రాజేశ్ ఖట్టర్, బ్రహ్మాజీ, వీటీవీ గణేశ్ తదితరులుబీ సంగీతం: అచ్చు రాజామణి, శ్యామ్ సీఎస్, సురేశ్ బొబ్బిలిబీ సినిమాటోగ్రఫీ: విజయ్ కె.చక్రవర్తిబీ ఎడిటింగ్: నవీన్ నూలిబీ నిర్మాత: బీవీఎస్ఎన్ ప్రసాద్‌బీ రచన, దర్శకత్వం: బొమ్మరిల్లు భాస్కర్‌బీ విడుదల: 10-04-2025 టిల్లు అంటే మనకు గుర్తొచ్చే పేరు సిద్ధు జొన్నలగడ్డ. జోష్‌కు మారుపేరైన ఆయన 'బొమ్మరిల్లు' భాస్కర్‌తో జట్టు కట్టి 'జాక్ - కొంచెం క్రాక్' అంటూ ఆశ్చర్యపరిచారు. 'బేబి' ఫేం వైష్ణవి చైతన్య కథానాయికగా నటించడంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. ఫీల్‌గుడ్ మూవీలకు కేరాఫ్ అడ్రస్ అయిన 'బొమ్మరిల్లు' భాస్కర్ ఎలాంటి ప్రభావం చూపించారు? సినిమా ఎలా ఉంది?

### కథేంటంటే..

పాబ్లో నెరుడా అలియాస్ జాక్ (సిద్ధు జొన్నలగడ్డ) చురుకైన నేటితరం యువకుడు. జీవితంలో ఏం చేసినా అందులో ఫన్ ఉండాలనేది సిద్ధాంతం. ఫన్ లేకుండా చేసే పని నరకంతో సమానమని నమ్ముతుంటాడు. అతని తత్వం నచ్చకపోవడంతో చాలా ఇంటర్వ్యూల్లో తిరస్కరణకి గురవుతాడు. అయినా సరే తన తీరుని మార్చుకోని జాక్... దేశాన్ని రక్షించడంలో ముందుండే 'రా' విభాగంలో చేరాలని ఇంటర్వ్యూకి వెళతాడు. అందులో ఎంపిక కాకముందే ఆపరేషన్ బటర్ ఫ్లై పేరుతో ఓ మిషన్ మొదలుపెడతాడు. తనలాగే 'రా' విభాగంలో చేరాలనుకున్న ఐపీఎస్ అధికారి రంగనాథ్‌తో కలిసి పొంచి ఉన్న ఉగ్ర ముప్పుని పసిగట్టి, వాళ్లని పట్టుకునేందుకు రంగంలోకి దిగుతాడు. మరి ఉగ్రవాదుల పన్నాగాన్ని జాక్ తిప్పికొట్టాడా?'రా'లో అతనికి ఉద్యోగం వచ్చిందా లేదా? మరోవైపు జాక్ ఏం చేస్తున్నాడో తెలుసుకునేందుకు అతడిని వెంటాడిన అఫ్షాన్ బేగం (వైష్ణవి చైతన్య) ఎవరు? ఆపరేషన్ రెడ్ థండర్ పేరుతో సాగిన మరో మిషన్ కథేమిటి? తదితర విషయాల్ని తెరపై చూసి తెలుసుకోవాల్సిందే!



### ఎలా ఉందంటే..

దేశానికి ముందుంటూ శత్రువుల కుట్రల నుంచి కంటికి రెప్పలా కాపాడేదే 'రా' (రీసెర్చ్ అండ్ అనాలిసిస్ వింగ్) అంటూ ఆ విభాగం ఎంత కీలకమైందో ఈ సినిమాలో దర్శకుడు చెప్పాడు. అలాంటి కీలక విభాగం ఎంత పకడ్బందీగా పనిచేస్తుందో.. దేశభద్రత, ప్రతిష్ఠకి సంబంధించిన ఆ వ్యవహారాలు ఎంత సీరియస్‌గా సాగుతుంటాయో ఊహించుకోవచ్చు. అలాంటి నేపథ్యాన్ని 'ఫన్' కోణంలో ఆవిష్కరించాలని ఎవరైనా అనుకుంటారా? కానీ, ఆ అవసరం బలంగా పడినట్టుంది దర్శకుడు బొమ్మరిల్లు భాస్కర్‌కు. 'టిల్లు స్క్వేర్' తర్వాత సిద్ధు జొన్నలగడ్డ చేసిన చిత్రమిది. టిల్లులా ఫన్ పంచుతాడనే అంచనాలతో ప్రేక్షకులు వస్తే? ఆ అంచనాకి తగ్గట్టుగా హీరో అల్లరి చేయకపోతే ప్రేక్షకులు నిరుత్సాహపడతారేమోననే సందేహాలు బలంగా వెంటాడినట్టున్నాయి. అందుకే సన్నివేశాల్ని టిల్లు ఇమేజ్‌కు అనుగుణంగా మార్చేసి, 'రా' విభాగంలోకి తీసుకెళ్లి అల్లరి చేయించాడు. ఎదురుగా ఉన్నది ఉగ్రవాదులైనా, రా అధికారులైనా ఇంకెవరైనా సరే ఓ ఆట ఆడుకుంటూ ఉంటాడు జాక్. ఐపీఎస్‌గా పనిచేస్తున్న రంగా దగ్గరికి వెళ్లి 'నువ్వూ, నేను రా ఏజెంట్స్, మనం ఓ మిషన్‌లో భాగంగా పనిచేస్తున్నామని తన చుట్టూ తిప్పుకొంటాడు హీరో. పోనీ, ఇంతా చేసి కడుపుబ్బా నవ్వించారా అంటే అదీ లేదు. అటు 'రా' విభాగంలో కనిపించే సీరియస్‌నెస్ లేక, ఇటు జాక్ చేసిన అల్లరి టిల్లు తరహాలో ఫన్ పంచలేక... సినిమా రెంటికీ చెడ్డ రేవడిలా తయారైంది. జోక్ కాదు ఫన్ అనే ఓ మాట ఈ సినిమాలో ఓ చోట వినిపిస్తుంది. కానీ, 'రా' నేపథ్యాన్ని, రా ఏజెంట్స్‌ని చూపించిన తీరు చూస్తే ఇదంతా ఓ పెద్ద జోక్ అనిపించక మానదు. హీరో పాత్ర, ఫిలాసఫీ విషయంలో మాత్రం బొమ్మరిల్లు భాస్కర్ మార్క్ కనిపిస్తుంది. హీరో నేపథ్యం, తను ప్రారంభించిన ఆపరేషన్ బటర్ ఫ్లై మిషన్, హీరోయిన్‌తో కలిసి చేసే సందడి తదితర సన్నివేశాలతో ప్రథమార్ధం పర్వాలేదనిపించినా, ద్వితీయార్ధంలో విషయమేమీ లేదు. నేపాల్‌కి మారిన కథ ఏ దశలోనూ ఆసక్తిని రేకెత్తించదు. చాలా వరకూ సన్నివేశాలు ఊహకు అందేలా సాగుతుంటాయి. పతాక సన్నివేశాలు తేలిపోయాయి.

### యూట్యూబర్ కదా చేయలేదని తీసేశారు..

### వైష్ణవి చైతన్య ఎమోషనల్ వీడియో


ఎవరెలా చేశారంటే.. టిల్లు తరహాలోనే తెరపై హుషారుగా కనిపిస్తూ సందడి చేశాడు సిద్ధు జొన్నలగడ్డ. టిల్లు మార్క్ సంభాషణలు కూడా ఇందులో ఉంటాయి. అయితే తను చేసే ప్రతి సినిమాలోనూ టిల్లు కనిపించలేడనే విషయాన్ని ఆయన ఎంత త్వరగా గుర్తిస్తే అంత మేలని ఈ సినిమా చెప్పకనే చెబుతుంది. వైష్ణవి చైతన్య అందంగా కనిపించింది. అంతకుమించి ఆమె పాత్రలో చెప్పుకోదగ్గ విషయమేమీ లేదు. హీరోయిన్ పాత్రలపై భాస్కర్ మార్క్ ప్రత్యేకంగా ఉంటుంది. కానీ, ఈ సినిమాలో ఆ ప్రభావమేమీ కనిపించదు. రా అధికారి మనోజ్ పాత్రలో ప్రకాష్‌రాజ్ కనిపిస్తారు. ఆ పాత్రలో బలం లేదు. నరేష్, సుబ్బరాజు తదితరులు అలవాటైన పాత్రల్లోనే కనిపిస్తారు. సాంకేతిక విభాగాల్లో కెమెరా పనితనం మెప్పిస్తుంది. నేపథ్య సంగీతం ఆకట్టుకుంటుంది. పాటలు పెద్దగా ప్రభావం చూపించవు. దర్శకుడు భాస్కర్ తన శైలిని పక్కనపెట్టి, హీరో ఇమేజ్‌కి లొంగి స్క్రిప్ట్ రాసుకుని కథ చెప్పినట్టు అనిపిస్తుంది. నిర్మాణం పర్వాలేదు. బలాలుజి సిద్ధు నటన ం అక్కడక్కడా ఫన్ బలహీనతలుజి - కథ, కథనం - నాయకానాయికల మధ్య కెమిస్ట్రీ బలం లేని దర్శకత్వం చివరిగా: జాక్... కొంచెం కాదు, చాలా క్రాక్ %గమనిక: ఈ సమీక్ష సమీక్షకుడి దృష్టికోణానికి సంబంధించింది. ఇది సమీక్షకుడి వ్యక్తిగత అభిప్రాయం మాత్రమే!

# టుక్ టుక్.. స్కూటర్‌లో ఉంది దేవుడా?

హర్ష్‌రోషన్, కార్తికేయ దేవ్, స్టీవెన్ మధు, శాన్వీ మేఘన ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'టుక్ టుక్'. ఓటీటీ 'ఈటీవీ విన్'లో స్ట్రీమింగ్ అవుతున్న ఈ సినిమా ఎలా ఉందంటే?



కమర్షియల్ హంగుల జోలికి పోకుండా విభిన్న కథలను ప్రేక్షకులకు పరిచయం చేస్తున్నారు చాలామంది వర్ధమాన దర్శక, రచయితలు. సుప్రీత్ సి. కృష్ణ తెరకెక్కించిన 'టుక్ టుక్' సినిమా ఆ కోవకు చెందిందే. ఆటోని పోలి ఉండే మ్యాజికల్ పవర్స్ ఉన్న స్కూటర్ ఇతివృత్తంగా రూపొందిన ఆ మూవీ ఓటీటీ 'ఈటీవీ విన్' లో స్ట్రీమింగ్ అవుతోంది. మరి, ఆ స్కూటర్ ప్రయాణం ఎలా సాగిందంటే? చిత్తూరు జిల్లాలోని ఓ పల్లెటూరికి చెందిన ముగ్గురు టీనేజర్లు మంచి స్నేహితులు. షార్ట్‌ఫిల్మ్ తీయాలని ఓ రోజు నిర్ణయించుకుంటారు. అయితే, కెమెరా కొనేందుకు డబ్బు ఉండదు. ఓ పెద్దాయన సలహాతో గ్రామంలో వినాయకచవితి వేడుకలు నిర్వహించేందుకు సిద్ధపడతారు. గ్రామస్థులు ఇచ్చే చందాతో కెమెరా కొనాలనేది వారి ఆశ. అంతా బాగానే ఉన్నా విగ్రహ ఊరేగింపునకు ఏ వాహనం దొరకని పరిస్థితి. అప్పుడే ఆ స్నేహితుల్లోకి ఒకరికి ఓ పాత స్కూటర్ గుర్తొస్తుంది. దాన్ని రిపేర్ చేయించి, ఆటోలా మార్చి వినాయకుడి విగ్రహాన్ని గంగ వద్దకు సాగనంపుతారు. తర్వాత, ఆ స్కూటర్‌కు పవర్స్ ఉన్నాయని తెలిసి భయానికి లోనవుతారు. అసలు స్కూటర్ ఎవరిది? ఆ స్నేహితులు నమ్మినట్టు అందులో ఆత్మ ఉందా? గ్రామస్థులు అనుకున్నట్టు దేవుడు ఉన్నాడా? స్కూల్ టీచర్ శిల్పకు, ఆ మిత్రులకు సంబంధమేంటి? సినిమా చూసి తెలుసుకోవాల్సిందే. వాహనం ప్రధానంగా సాగే కథతో ఇప్పటికే పలు సినిమాలొచ్చాయి. 'టుక్ టుక్' కూడా అలాంటిదే. ముగ్గురు స్నేహితులు, స్కూల్ టీచర్ జీవితాన్ని స్కూటర్ ఎలా ప్రభావితం చేసిందన్నది ఇందులో కీలకాంశం. ముగ్గురు టీనేజర్ల పరిచయం, వారు చేసే అల్లరి ప్రేక్షకుడిని తన గతంలోకి తీసుకెళ్లేలా చేస్తాయి. అయితే, అసలు కథలోకి వెళ్లేందుకు దర్శకుడు చాలా సమయం తీసుకున్నారు. స్కూటర్‌లో ఉన్నది దేవుడా? దెయ్యమా? అన్నది తెలుసుకునే క్రమంలో ఆ మిత్రులు చేసే హంగామా నవ్వులు పంచుతుంది. అదే ఎపిసోడ్‌తో.. దేవుడి పేరు చెప్పి ప్రజలను కొందరు ఎలా మోసం చేస్తున్నారన్నది చూపించే ప్రయత్నం చేశారు దర్శకుడు. స్కూటర్ మ్యాజికల్ పవర్స్ వెనుక ఉన్నదేంటో తెలిసినా.. అలా చేయడానికి కారణమేంటన్నది స్పష్టంగా చెప్పకపోవడం ప్రేక్షకుడికి కాస్త అసంతృప్తే. ప్రథమార్ధాన్ని కామెడీ, కొన్ని హారర్ ఎలిమెంట్స్‌తో నడిపించిన దర్శకుడు ద్వితీయార్ధంలో శిల్ప- నవీన్‌ల ప్రేమకథకు అధిక ప్రాధాన్యం ఇచ్చారు. వీరి స్టోరీ గురించి తెలుసుకున్న ముగ్గురు స్నేహితుల్లో వచ్చిన మార్పును చక్కగా చూపించారు. ఏదైనా ఘటన జరిగితే ఎక్కువ మంది చెప్పిందే నిజమని నమ్మడం వల్ల కొందరి జీవితాలు ఎలా మలుపు తిరుగుతాయో శిల్ప పాత్ర ద్వారా తెలియజేసే ప్రయత్నం చేశారు. ఆమెకు ఎదురైన పరిణామాల నేపథ్యంతో.. సన్నివేశాలను ఇంకా ఉత్కంఠ భరితంగా చూపించి ఉంటే బాగుండేది. ఆమెతోపాటు నవీన్ పాత్రకూ సరైన ముగింపు ఇవ్వలేదు. క్లైమాక్స్ ఊహకు తగ్గట్టే ఉంటుంది. స్నేహితులుగా హర్ష్‌రోషన్, కార్తికేయ దేవ్, స్టీవెన్ మధు ఆకట్టుకుంటారు. శిల్ప పాత్రలో శాన్వీ మేఘన



# విధ్వంసకర నేలపైకి...

వచ్చే ఏడాది అత్యంత ప్రతిష్ఠాత్మకమైన చిత్రాలు తెలుగు ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. అందులో ఒకటి ఎన్టీఆర్ - ప్రశాంత్ నీల్ కలయికలో రూపొందుతున్న చిత్రం. వచ్చే ఏడాది అత్యంత ప్రతిష్ఠాత్మకమైన చిత్రాలు తెలుగు ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. అందులో ఒకటి ఎన్టీఆర్ - ప్రశాంత్ నీల్ కలయికలో రూపొందుతున్న చిత్రం. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ నిర్మిస్తోన్న ఈ సినిమా గురించి ఓ కీలకమైన విషయాన్ని పంచుకుంది చిత్రబృందం. విధ్వంసకర నేలపైకి అడుగు పెడుతున్నారంటూ ఈ నెల 22 నుంచి ఎన్టీఆర్ (%చీ=%) ఈ సినిమా సెట్లోకి రానున్న సంగతిని బయట పెట్టింది. వచ్చే ఏడాది సంక్రాంతి సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమా చిత్రీకరణ చాలా రోజుల కిందటే ప్రారంభమైంది. ఎన్టీఆర్ లేకుండా, ఇతర తారాగణంపై ప్రశాంత్ నీల్ కొన్ని సన్నివేశాల్ని చిత్రీకరించారు. ఇక ఎన్టీఆర్ అడుగు పెట్టారంటే చిత్రీకరణ మరింతగా ఊపందుకుంటుంది. ఈ సినిమా కోసం ఎన్టీఆర్ ప్రత్యేకంగా సన్నద్ధమయ్యారు. బరువు తగ్గి బాగా





నాజూగ్గా కనిపిస్తున్నారు. 'దేవర' తర్వాత ఎన్టీఆర్... 'సలార్' తర్వాత ప్రశాంత్ నీల్ కలిసి చేస్తున్న చిత్రమిది. లిటిల్ వారియర్... ధైర్యంగా ఉండు: సింగపూర్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో మార్క్ శంకర్ గాయపడటంపై విచారం వ్యక్తం చేశారు అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్. ఈ సంఘటన గురించి తెలిసి ఎంతో బాధపడ్డానని, తను త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్టుగా ఎక్స్ ద్వారా ఓ పోస్ట్‌ని పంచుకున్నారు. లిటిల్ వారియర్, ధైర్యంగా ఉండు... అంటూ మార్క్‌ని ఉద్దేశించి వ్యాఖ్య చేశారు ఎన్టీఆర్. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, ప్రముఖ కథానాయకుడు పవన్‌కల్యాణ్ చిన్న కుమారుడైన మార్క్ శంకర్ సమ్మర్ క్యాంప్‌లో భాగంగా సింగపూర్‌లోని ఓ పాఠశాలలో చేరగా, అందులో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. మంగళవారం పవన్‌కల్యాణ్‌తోపాటు, చిరంజీవి దంపతులు సింగపూర్ బయల్దేరి వెళ్లారు.

# మరో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్‌లో 'మనమే'

హైదరాబాద్: శర్వానంద్, కృతిశెట్టి జంటగా నటించిన చిత్రం 'మనమే' శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వం వహించారు. రొమాంటిక్ కామెడీ డ్రామాగా రూపొందిన ఈ సినిమా గతేడాది జూన్‌లో విడుదలై మిశ్రమ స్పందనలకే పరిమితమైంది. ప్రస్తుతం ఇది అమెజాన్ ప్రైమ్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోన్న విషయం తెలిసిందే. త్వరలో ఈ సినిమా ఆహా వేదికగా ప్రేక్షకులకు అందుబాటులో ఉండనుంది. ఇదే విషయాన్ని సదరు ఓటీటీ సంస్థ తెలియజేసింది. ఏప్రిల్ 11 నుంచి తమ ప్లాట్‌ఫామ్ వేదికగా ఈ సినిమాను వీక్షించవచ్చు అని చెప్పింది.

### స్టార్ హీరో సినిమా.. రిలీజైనట్లు కూడా తెలియదు: గౌతమ్ మేనన్ అసహనం



కథేంటంటే: లండన్‌లో మాస్టర్స్ పూర్తిచేసి ఖాళీగా ఉంటూ జీవితాన్ని జల్సాగా గడిపేస్తుంటాడు విక్రమ్ (శర్వానంద్). అనాథైన తన మిత్రుడు అనురాగ్ (త్రిగుణ్)ను చిన్నప్పటినుంచి అన్నీ తానై చూసుకుంటాడు. ఓరోజు జరిగిన ప్రమాదంలో అనురాగ్, అతని భార్య శాంతి మరణిస్తారు. దీంతో అనాథగా మిగిలిన వాళ్ల కొడుకు ఖుషి (విక్రమ్ ఆదిత్య) సంరక్షణ బాధ్యత శాంతి స్నేహితురాలు సుభద్ర (కృతి శెట్టి)తో కలిసి విక్రమ్ తీసుకోవాల్సి వస్తుంది. అలా వాళ్లిద్దరూ పెళ్లి కాకున్నా ఖుషి కోసం తల్లిదండ్రులుగా ఆ బాధ్యతలు భుజానికెత్తుకుంటారు. ఆ బాబును పెంచే విషయంలో విక్రమ్, సుభద్రలకు ఎలాంటి అనుభవాలు ఎదురయ్యాయి? ఇద్దరి మధ్య ఎన్ని గొడవలు జరిగాయి? పెళ్లికి ముందే వేరే కుర్రాడితో కలిసి ఓ చిన్నారి సంరక్షణ బాధ్యతలు తీసుకున్నందుకు సుభద్రకు కాబోయే భర్త కార్తీక్ (శివ కందుకూరి) ఎలా స్పందించాడు? ఖుషిని పెంచే క్రమంలో విక్రమ్ తనని తాను ఎలా మార్చుకున్నాడు? అనే అంశాలతో ఈ సినిమా సిద్ధమైంది.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com